teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 349 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 11 మే 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## నేడు విడుదలకానున్న ఈఏపీసెట్ ఫలితాలు

ర్యాంకులు, మార్కుల జాబితా వెల్లడించనున్న అధికారులు




04

# భారత్ పాక్‌ల మధ్య కాల్పుల విరమణ

అధికారికంగా ప్రకటించిన భారత్

సా. 5 గ. నుంచి అన్ని రకాల కాల్పుల విరమణకు ఒప్పందం

ఉగ్ర చర్యలకు పాల్పడితే యుద్ధ చర్యకు పాల్పడ్డట్లే పాకిస్థాన్‌కు భారత్ వార్నింగ్

తెలంగాణ బ్యూరో, మే 10 (తీన్మార్ న్యూస్): కాల్పుల విరమణను భారత్ అధికారికంగా ప్రకటించింది. పాకిస్థాన్ డైరెక్టర్స్ జనరల్ ఆఫ్మిలిటరీ ఆపరేషన్స్ శనివారం మధ్యాహ్నం 3.35గంటలకు భారత డీజీఎంవోకి ఫోన్ చేసిందని భారతవిదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి భూమిపై, గగనతలంలో, సముద్రంలో అన్ని రకాల కాల్పులు, సైనిక చర్యలను ఇరుపక్షాలు నిలిపివేయాలని వారితో ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ ఒప్పందాన్ని అమలు చేయడానికి ఇవాళ రెండు వైపులా సూచనలు ఇస్తున్నట్లు చెప్పారు. డైరెక్టర్స్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ మే 12న మళ్లీ చర్చలు



## మళ్లీ దాడులకు పాల్పడితే పాక్‌కు గట్టి సమాధానం ఇస్తాం

రక్షణ మంత్రిత్వ శాఖ స్పష్టం

మీడియా సమావేశంలో ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ అధికారులు

పాక్ ఆరోపణలు అవాస్తవం: కల్నల్ సోఫియా ఖురేషీ

న్యూ ఢిల్లీ, మే 10 (తీన్మార్ న్యూస్): భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ కొనసాగుతుందని అయితే మళ్లీ దాడులకు పాల్పడితే మాత్రం పాక్‌కు తగిన సమాధానం ఇస్తామని రక్షణ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. సీజ్ ఫైర్ ప్రకటన అనంతరం శనివారం ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌కు చెందిన అధికారులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమండోర్ రఘు ఆర్ నాయర్

మిగతా 2 లో





## తప్పుడు ఫిర్యాదులకు చెక్ పెట్టడానికి ప్రాథమిక విచారణ

హైడ్రా పోలీసు స్టేషన్ విషయంలో కీలక నిర్ణయం

న్యాయశాఖ ఉత్తర్వుల తర్వాత అధికారికంగా పని షురూ

హైడ్రా కమిషనర్ ఏవీరంగనాథ్

.. వివరాలు 2లో




## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పరిధిలో డ్రోన్‌లపై నిషేధం

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

ఎయిర్‌పోర్ట్‌కు 10 కిలో మీటర్ల పరిధిలో డ్రోన్లు బ్యాన్

జూన్ 9 వరకు అమలులో నిషేధం

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

.. వివరాలు 2లో





# అట్టహాసంగా మిస్‌వరల్డ్ పోటీలు



ఘనంగా ప్రారంభమైన 72వ మిస్ వరల్డ్ పోటీలు


లాటిన్ అమెరికాతో పోటీదారులు రాక మొదలు

22 దేశాలు నుంచి ప్రాతినిథ్యం వహించిన అందాల తారలు

మిస్ ఇండియా నందిని గుప్తా రాగానే మారుమోగిన స్టేడియం

250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన

విదేశీ అతిథులను ఆకట్టుకున్న గుస్సాడీ, కొమ్ము కోయ ప్రదర్శన



02

హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రారంభ కార్యక్రమాలు నిర్వహించారు.



## ఈ నెల 27 నాటికి దేశంలోకి నైరుతి రుతు పవనాలు

జూన్ 1 నుంచి కేరళను తాకనున్న రుతుపవనాలు

భారత వాతావరణశాఖ వెల్లడి

తెలంగాణ బ్యూరో, మే 10 (తీన్మార్ న్యూస్): ఈ నెల 27 నాటికి దేశంలోకి నైరుతి రుతు పవనాలు ప్రవేశిస్తాయని భారత వాతావరణశాఖ తెలిపింది. సాధారణంగా జూన్ 1 నుంచి రుతుపవనాలు కేరళను తాకుతాయి. ఈ సారి మూడు రోజుల

మిగతా 2 లో



## మే 14న రామప్ప దేవాలయంకు ప్రపంచ సుందరీమణులు

ఆ రోజు నిలిపివేయనున్న టూరిస్ట్‌ల సందర్శనలు

మీడియాకు ప్రత్యేక స్టాల్ ను ఏర్పాటు

కలెక్టర్, ఎస్పీ శబరీశ్ లు ప్రెస్‌మీట్లో ప్రకటన

02

## హైదరాబాద్లో బాణాసంచా కాల్చడంపై నిషేధం

నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆర్డర్ జారీ

తదుపరి ఆదేశాల వరకు కొనసాగనున్న నిబంధనలు






## ఆపరేషన్ కగార్ పై భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతల ఎఫెక్ట్

సీఆర్పీఎఫ్ బలగాలను రప్పించాలని కేంద్రం నిర్ణయం

హెడ్ క్వార్టర్స్ లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు

## కాల్పుల విరమణ నేపథ్యంలో ఐపీఎల్ పై అందరి దృష్టి



02

మళ్లీ ప్రారంభం కాబోతున్న ఆగిన మ్యాచులు

కొత్త షెడ్యూల్ పై బీసీసీఐ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం



04

## కార్యదర్శులపై పని భారం నిజమే

పంచాయితీ కార్యదర్శుల డిమాండ్లను పరిష్కరిస్తాం

కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి సీతక్క

# అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు

హైదరాబాద్, మే 10 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రారంభ కార్యక్రమాలు నిర్వహించారు. పోటీల ప్రారంభానికి ముందు అందెశ్రీ రచించిన రాష్ట్ర గీతం జయ జయ హే తెలంగాణ ఆలపించారు. 250 మంది కళాకారులతో కన్నుల పండుగగా పేరిణి నృత్య ప్రదర్శన చేశారు. ఈ మిస్ వరల్డ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, హైదరాబాద్ నగర మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్ క్రిష్టినా పిజ్కోవా హాజరయ్యారు. ఆయా దేశాల సంస్కృతి, సాంప్రదాయ వేష దారణలతో లాటిన్ అమెరికా దేశాల కంటెస్టర్లు అలరించారు. గుస్సాడీ, కొమ్ము కోయ కళాకారులు ప్రదర్శన విదేశీ అతిథులను ఆకట్టుకున్నది. కరేబియన్ లాటిన్ అమెరికాతో పోటీదారులు రాక మొదలయింది. ముందుగా అర్జెంటీనా కంటెస్టెంట్ ర్యాంప్ వాక్ చేశారు. రెండవ రౌండ్‌లో ఆఫ్రికా ఖండం, మూడవ రౌండ్‌లో యూరప్ ఖండం ప్రతినిధులు వారి సంస్కృతి సాంప్రదాయాలను ప్రదర్శించారు. చివరి రౌండ్‌లో ఆసియా ప్రతినిధులు ర్యాంపుపైకి వచ్చారు. మొత్తం 22 దేశాలు నుంచి ప్రాతినిథ్యం వహించాయి. వారి సంస్కృతి సాంప్రదాయాలను తమదైన శైలిలో ప్రదర్శించారు. మిస్ ఇండియా నందిని గుప్తా ర్యాంప్‌పైకి రాగానే స్టేడియం మారుమోగింది.





## మళ్లీ దాడులకు పాల్పడితే పాక్‌కు గట్టి సమాధానం ఇస్తాం

మొదటి పేజీ తరువాయి



మాట్లాడారు. ఇరు దేశాల మధ్య కుదిరిన అవగాహనకు మేము కట్టుబడి ఉంటాం. కానీ మళ్లీ దాడులకు పాల్పడితే తీవ్ర పరిణాలుంటాయి. వాటిని తిప్పకొట్టడానికి భారత సైన్యం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. మాతృభూమి సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడటానికి కట్టుబడి ఉంటుంది అని తెలిపారు. పాకిస్తాన్ చేసే ఏ సాహసోపేతమైన చర్యలనైనా గట్టిగా ఎదుర్కొంటామన్నారు. దేశ రక్షణ కోసం అవసరమైన ఏ కార్యకలాపాలనైనా చేపట్టడానికి రెడీగా ఉన్నామన్నారు. ఉద్రిక్తతలను పెంచడానికి ప్రయత్నిస్తే తీవ్ర చర్యలకు దిగుతామని హెచ్చరించారు. ఈ ప్రెస్ మీట్‌లో ఆర్మీ నుంచి కల్నల్ సోఫియా ఖురేషి, ఎయిర్ ఫోర్స్ నుంచి వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ లు సైతం పాల్గొన్నారు.

**పాక్ ఆరోపణలు అవాస్తవం: కల్నల్ సోఫియా ఖురేషీ**

భారత్‌కు చెందిన ఎస్-400, జేఎఫ్-17లు ధ్వంసం చేశామని పాక్ చేసిన ఆరోపణలను కల్నల్ సోఫియా ఖురేషీ ఖండించారు. పాక్ దాడుల్లో ఎటువంటి వైమానిక రక్షణ వ్యవస్థలు దెబ్బతినలేదని స్పష్టం చేశారు. సిర్సా, జమ్మూ, పఠాన్‌కోట్, భటిండా, నలియా, భుజ్ వంటి మా వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయని పాక్ చేస్తున్న ప్రచారం కూడా అవాస్తమని తెలిపారు. చండీగఢ్, వ్యాస్‌లోని మందుగుండు సామగ్రి డిపో దెబ్బతిడం కూడా పుకారేనని కొట్టి పారేశారు. ఈ సైనిక సౌకర్యాలన్నీ పూర్తిగా సురక్షితంగా ఉన్నాయని వెల్లడించారు. భారత సైన్యం మసీదులను ధ్వంసం చేసిందని పాకిస్తాన్ తప్పుడు ఆరోపణలు చేసిందని, కానీ భారత్ ఒక లౌకి దేశం దాని రాజ్యాంగ విలువలకు లోబడి నడుచుకుంటుందని చెప్పారు.

## తప్పుడు ఫిర్యాదులకు చెక్ పెట్టడానికి ప్రాథమిక విచారణ

హైదరాబాద్, మే 10 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్‌అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) పోలీసు స్టేషన్ కార్యకలాపాలకు సంబంధించి కమిషనర్ ఏవీరంగనాథ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. దురుద్దేశాలతో కూడిన, తప్పుడు ఫిర్యాదులకు చెక్ చెప్పడానికి ప్రాథమిక విచారణ (పీఈ) విధానాన్ని ప్రవేశపెడుతున్నారు. ఎలాంటి ఫిర్యాదు వచ్చినా ఈ విచారణ పూర్తి చేసి, నేరానికి సంబంధించిన ప్రాథమిక ఆధారాలు లభించిన తర్వాతే హైడ్రా ఠాణాలో కేసు నమోదవుతుంది. ప్రతి ఫిర్యాదును కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించి, సిఫార్సు చేసిన తర్వాతే పోలీసుస్టేషన్‌కు చేరుతుంది. హైడ్రా పోలీసుస్టేషన్ డిజిగ్నేటెడ్ కోర్టుకు సంబంధించి న్యాయశాఖ ఉత్తర్వులు జారీ తర్వాత అధికారికంగా పని చేయడం ప్రారంభించనుంది. కొన్ని ఫిర్యాదుల వెనుక అనేక ఉద్దేశాలు ప్రభుత్వ భూములు, లే అవుట్లలో ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాలు, పార్కులు, చెరువులు, కుంటలు, నాలాల కబ్జాలకు సంబంధించిన కేసుల్ని హైడ్రా ఠాణా నమోదు చేయనుంది. వీటితో పాటు నిర్మాణాల కోసం ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ వంటి వాటిని ధ్వంసం చేసినా పరిగణనలోకి తీసుకుంటోంది. ఇప్పటి వరకు తమ దృష్టికి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ముందుకు వెళ్తున్న హైడ్రా అధికారులు తీవ్రమైన అంశాలు, నకిలీ పత్రాల సృష్టి, ఫోర్జరీ వంటివి గుర్తిస్తున్నారు. ఆయా ఆక్రమణల్ని తొలగించడంతో పాటు బాధ్యులపై స్థానిక ఠాణాల్లో ఫిర్యాదులు చేస్తున్నారు. కాగా హైడ్రాకు వస్తున్న ఫిర్యాదుల్లో కొన్ని వ్యక్తిగత విభేదాలు, కక్షసాధింపు చర్యలు, బెదిరింపుల దందాలతో ముడిపడి ఉంటున్నాయి. దీన్ని పరిగణనలోకి తీసుకున్న కమిషనర్ రంగనాథ్ హైడ్రా ఠాణాలో కేసుల విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. అవసరమైతే సుమోటో కేసులు కబ్జాలు, ప్రజా ఆస్తుల ధ్వంసానికి సంబంధించి ఫిర్యాదు చేయాలని భావించిన వారు నేరుగా హైడ్రా ఠాణాకు వెళ్లినా వెంటనే కేసు నమోదు కాదు. ఆ ఫిర్యాదును జనరల్ డైరీలో (జీడీ) ఎంట్రీ చేసే సిబ్బంది కమిషనర్ దృష్టికి తీసుకురావాల్సి ఉంటుంది. కమిషనర్ సిఫార్సు మేరకు సిబ్బంది విచారణ చేపడతారు. ఫిర్యాదుతో జత చేసిన పత్రాలు, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులతో పాటు ఆయా శాఖలు, విభాగాలకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తారు. ఈ వివరాలతో పీఈ పూర్తి చేసి.. నేరం జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు జోడించి కమిషనర్‌కు నివేదిక ఇస్తారు. ఆపై ఆయన ఆమోదంతో కేసు నమోదవుతుంది. నేరం ఏ సంవత్సరంలో జరిగిందో పరిగణనలోకి తీసుకునే ఎస్‌హెచ్‌ఓ ఆరోపణలు జోడిస్తారు. ఇప్పటికే వేర్వేరు ఠాణాల్లో నమోదైన కేసుల్ని విడతల వారీగా హైడ్రా స్టేషన్‌కు బదిలీ చేయనున్నారు.

## భారత్ పాక్‌ల మధ్య కాల్పుల విరమణ

మొదటి పేజీ తరువాయి



జరుపుతుందని ప్రకటించారు. భారత్, పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ప్రకటన చేసిన విషయం తెలిసిందే. యుద్ధ సమయంలో ఇరు దేశాలు విజ్ఞత పాటించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అమెరికా మధ్యవర్తిత్వంతో సుదీర్ఘ మంతనాల తర్వాత తక్షణ, సంపూర్ణ విరమణకు ఇరు దేశాలు ఒప్పుకున్నాయని చెప్పారు. ట్రంప్ ఈ ట్వీట్ చేసిన కొన్ని సేపటికే భారత్ కూడా కాల్పుల విరమణ చేస్తున్నట్లు ప్రకటన చేసింది. పహల్గాంలో గత నెల 22న ఉగ్రవాదులు టూరిస్టులను మతం పేరు అడిగి మరీ కాల్చిచంపడంతో పాకిస్థాన్ భూభాగంపై భారత్ దాడులు జరిపింది. దీంతో పాకిస్థాన్ కూడా భారత భూభాగాలపై దాడులు యత్నించింది. భారత్ దీటుగా సమాధానం చెప్పింది. పాకిస్థాన్ ప్రకటన పాకిస్థాన్, ఇండియా కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ పాకిస్థాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ కూడా ట్వీట్ చేశారు. తమ దేశం ఎల్లప్పుడూ శాంతి, భద్రతలనే కోరుకుంటుందని చెప్పుకొచ్చారు. తన సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతపై రాజీపడకుండానే శాంతి, భద్రతలకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఉగ్ర చర్యలకు పాల్పడితే యుద్ధ చర్యకు పాల్పడ్డట్టే

పాకిస్థాన్‌కు భారత్ వార్నింగ్ ఇచ్చింది. భవిష్యత్తులో ఏదైనా ఉగ్రవాద చర్యలకు పాల్పడితే భారత్‌పై యుద్ధ చర్యకు పాల్పడ్డట్టుగానే పరిగణించాలని కేంద్ర సర్కారు నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు మీడియాకు తెలిపాయి. భారత్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రకారం ఇకపై దేశంపై జరిగే ఉగ్రదాడులను యుద్ధంగానే పరిగణిస్తారు. అందుకు తగ్గట్టుగానే భారత్ ప్రతిస్పందన ఉంటుంది.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పరిధిలో డ్రోన్‌లపై నిషేధం




రంగారెడ్డి, మే 10 (తీన్మార్ న్యూస్): భారత్ - పాకిస్తాన్ మధ్య యుద్ధం తారా స్థాయికి చేరింది. దేశంలోని పలు కీలక నగరాలే లక్ష్యంగా పాక్ డ్రోన్ దాడులకు పాల్పడుతోంది. ఈ దాడులను భారత సైన్యంగా ధీటుగా తిప్పికొడుతోంది. వరుస డ్రోన్ దాడుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పరిధిలో డ్రోన్‌ల పై నిషేధం విధించింది. ఎయిర్‌పోర్ట్‌కు 10 కిలో మీటర్ల పరిధిలో డ్రోన్లను బ్యాన్ చేశారు. జూన్ 9వ తేదీ వరకు ఈ నిషేధం అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరోవైపు శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు కాల్ రావడం కలకలం రేపింది. దీంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి.

## ఆపరేషన్ కగార్ పై భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతల ఎఫెక్ట్



తెలంగాణ బ్యూరో, మే 10 (తీన్మార్ న్యూస్): భారత్, పాకిస్తాన్ మధ్య ముదురుతున్న ఉద్రిక్తతల ఎఫెక్ట్ ఆపరేషన్ కగార్ పై పడింది.. తెలంగాణ సరిహద్దుల్లోని సీఆర్పీఎఫ్ బలగాలను రప్పించాలని నిర్ణయించింది కేంద్రం. శనివారం (మే 10) సీఆర్పీఎఫ్ కోబ్రా జవాన్లను తమ హెడ్ క్వార్టర్స్ లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది కేంద్రం. పామూరు, ఆలూబాక, పెద్దగుట్ట పరిసరాల్లో మోహరించిన బలగాలకు రిలీవ్ చేయాలని నిర్ణయించింది. ఇండియా పాకిస్తాన్ వార్ నేపథ్యంలో కర్రేగుట్టల నుండి సుమారు 9వేల మందికి పైగా బలగాలను వెనక్కి రప్పించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ క్రమంలో ఆదివారం (మే 11) ఉదయంలోగా బలగాలు ఇండో - పాక్ బార్డర్ కు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆపరేషన్ కగార్ ఛత్తీస్గఢ్ వైపు సీఆర్పీఎఫ్ 217, 81, 86 బెటాలియన్లు, %ణ=+, ాుఖీ%, బస్తర్ ఫైటర్స్ ఆధ్వర్యంలో యదావిధిగా కొనసాగనుంది.ఇదిలా ఉండగా.. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేసి, మావోయిస్టులతో చర్చలు జరపాలని ఆదివాసీ, గిరిజన, ప్రజాసంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. అటవీ ప్రాంతాల్లో గల ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను మొదలు పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్రెగుట్టల్లో జరుగుతున్న యుద్ధాన్ని ఆపాలని, కేంద్ర బలగాలను వెనక్కి రప్పించాలని డిమాండ్ చేశారు. చర్చలకు సిద్ధమేనని మావోయిస్ట్ పార్టీ సైతం ప్రకటించిందని, ప్రభుత్వం ముందుకు వచ్చి చర్చలు జరిపి ఆదివాసుల హక్కుల కాపాడాలన్నారు.

## జమ్మూ, కశ్మీర్ లో చిక్కుకుపోయిన తెలుగు విద్యార్థులు

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కు లేఖ రాసిన విద్యార్థులు

### సురక్షిత ప్రాంతాలకు తరలించాలని విజప్తి

### 30 ఎమర్జెన్సీకాల్స్ వచ్చినట్టు వెల్లడించిన అధికారులు



తెలంగాణ బ్యూరో, మే 10 (తీన్మార్ న్యూస్): కశ్మీర్ లో ఉగ్రవాదులు టూరిస్టులపై దాడి అనంతరం భారత్ ఆపరేషన్ సిందూర్ ప్రయోగించింది. ఈ దాడి మొత్తం 9 ప్రాంతాల్లోని ఉగ్రవాదుల శిబిరాలపై జరపగా 100 మందికి పైగా మృతి చెందారు. కాగా భారత్ చేసిన ఈ దాడులకు ప్రతీకారంగా పాకిస్తాన్ ప్రత్యక్ష దాడులకు పాల్పడుతుంది. భారత పౌరులు, ఆస్తులు, ఆర్మీని టార్గెట్ చేసుకుని దాడులకు పాల్పడుతుంది. దీంతో భారత్ పాక్ దాడులను తిప్పికొడుతూ పాకిస్తాన్ పై విరుచుకుపడుతుంది. దీంతో గత రెండు రోజులుగా ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో జమ్మూ, కశ్మీర్ ప్రాంతంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు చిక్కుకొని పోయినట్లు తెలుస్తోంది. శనివారం ఉదయం తమను కాపాడాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కు తెలుగు విద్యార్థుల లేఖ రాశారు. కశ్మీర్ నుంచి సురక్షిత ప్రాంతాలకు తమను తరలించాలని విద్యార్థులు కేంద్రమంత్రికి విజప్తి చేశారు. దీంతో వెంటనే స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ యూనివర్సిటీ అధికారులు, స్థానిక కలెక్టర్‌తో మాట్లాడారు. కాగా కేంద్ర మంత్రి ఆదేశాలతో తెలంగాణకు చెందిన 23 మంది విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలిస్తున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా యుద్ధ పరిస్థితుల నేపథ్యంతో ఢిల్లీ తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ చేశారు. సరిహద్దుల్లో చిక్కుకున్న తెలంగాణ పౌరులకు సహాయం కోసం ఏర్పాటు చేయగా ఇప్పటివరకు 30 ఎమర్జెన్సీకాల్స్ వచ్చినట్టు అధికారులు వెల్లడించారు. అలాగే ఈ కంట్రోల్ రూమ్ ద్వారా 8 మందిని సురక్షితంగా కాపాడినట్టు వివరించారు.

## ఈ నెల 27 నాటికి దేశంలోకి నైరుతి రుతు పవనాలు



మొదటి పేజీ తరువాయి

ముందే దేశంలోకి ప్రవేశించనున్నాయి. కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించే సమయం గత 150 సంవత్సరాలుగా మారుతూనే ఉంది. అత్యంత వేగంగా 1918లో మే 11న, అత్యంత ఆలస్యంగా 1972 జూన్ 18న ప్రవేశించాయని ఐఎండీ తెలిపింది. 2009లో మే 23న కేరళలోకి ప్రవేశించాయి. ఇప్పుడు ఈ ఏడాది ఐఎండీ ఊహించిన విధంగా నైరుతి రుతుపవనాలు తాకితే, 2009 తర్వాత అతి త్వరగా నైరుతి రుతుపవనాలు ప్రవేశించినట్లు అవుతుంది. అయితే రుతుపవనాల కేరళను తాకిన తేదీకి, దేశవ్యాప్త వర్షపాత శాతానికి ఎలాంటి సంబంధం లేదని ఐఎండీ అధికారి వెల్లడించారు. ఈ ఏడాది వర్షాకాలంలో సాధారణం కంటే ఎక్కువే వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ కొద్ది రోజుల క్రితమే తెలిపింది. మొత్తం వర్షాకాలంలో ఎల్ నినో తరహా వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం లేదని తెలిపింది. సాధారణం కంటే ఎక్కువే వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మహాపాత్ర తెలిపారు.

## మే 14న రామప్ప దేవాలయంకు ప్రపంచ సుందరీమణులు

ములుగు, మే 10 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ సుందరీ పోటీలకు ఆతిథ్యం ఇస్తున్న నేపథ్యంలో ఈ నెల 14న ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేటలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని కంటెస్టంట్లు సందర్శించనున్నట్లు కలెక్టర్ దివాకర వెల్లడించారు. తెలంగాణ భాష, సంస్కృతి, రుచులు తెలిసేలా ఏర్పాట్లు చేస్తున్నామని, ఆఫీసర్లు, ప్రజలు ఈ కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. ములుగు కలెక్టరేట్ లో ఎస్పీ శబరీశ్‌తో కలిసి ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. 14న రామప్ప సందర్శనకు టూరిస్ట్‌లను నిలిపివేస్తున్నామని, పాలంపేటలో అర్చనుంచి మధ్యాహ్నం 2 గంటల నుంచి ఎవరినీ లోపలికి అనుమతించమని, కేవలం గ్రామస్తులకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. 35 దేశాల నుంచి వచ్చే మిస్ వరల్డ్ పోటీల కంటెస్టెంట్లు మధ్యాహ్నం నుంచి షెడ్యూల్ ప్రకారం రామప్ప ఆలయాన్ని సందర్శిస్తారని, వారితోపాటు వ్యక్తిగత సహాయకులు, ఫొటో, వీడియోగ్రాఫర్లు తదితరులు సుమారు 250 మంది వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎవరికీ ఆలయంలోపలికి అనుమతి ఉండదన్నారు. మీడియాకు ప్రత్యేక స్టాల్ ను ఏర్పాటు చేస్తున్నామని, పరిమిత సంఖ్యలో మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఎవరూ ఫొటోలు, వీడియోల కోసం డ్రోన్ కెమెరాలను ఎగురవేయొద్దని, 5 కి.మీ రేడియస్ లో డ్రోన్లకు నిషేధం ఉందన్నారు. ఎస్పీ మాట్లాడుతూ రామప్పలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, అంతర్జాతీయ ఈవెంట్ ను సక్సెస్ చేసేందుకు సహకరించాలన్నారు.

## హైదరాబాద్లో బాణాసంచా కాల్చడంపై నిషేదం

హైదరాబాద్, మే 10 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లో బాణాసంచా కాల్చడంపై నిషేదం విదిస్తూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆర్డర్ జారీ చేశారు. యుద్ధ వాతావరణ నేపథ్యంలో దేశం అంతటా హై అలర్ట్ పరిస్థితి ఉండటం, తెలంగాణలోని హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో భద్రతా సన్నాహక చర్యల కొనసాగుతున్న ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీవీ ఆనంద్ తెలిపారు. హైదరాబాద్ సిటీ పోలీసు చట్టం, 1348 ఫస్లీ (నం. %×శ%) సెక్షన్ 67 (సి) కింద ఆయనకు అప్పగించిన అధికారాలను వినియోగించుకుంటూ, ప్రజా భద్రత ప్రయోజనాల కోసం, ముఖ్యంగా సైనిక కంటోన్మెంట్, చుట్టుపక్కల, పబ్లిక్ స్థలాల్లో బాణసంచా లేదా ఫైర్‌వర్క్‌లను పేల్చడం కఠినంగా నిషేధించబడినట్లు సామాన్య ప్రజలకు ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రస్తుత యుద్ధ వాతావరణంలో బాణసంచా నుంచి వచ్చే భారీ శబ్దాలు సంక్షోభ సంకేతాలు, పేలుడు, ఉగ్రవాద సంబంధిత కార్యకలాపంగా సులభంగా తప్పుగా అర్థం అయ్యే అవకాశం ఉంది. ఇది ప్రజల్లో భయాందోళనకు దారితీసి, ప్రజా శాంతి భద్రతలకు భంగపరచవచ్చని, అలాగే ఈ బాణసంచా శబ్దాలు భద్రతా దళాలపై అనవసరమైన ఒత్తిడి కలిగించవచ్చని అన్నారు. దేశవ్యాప్తంగా ఇటీవల ఉగ్రవాద కార్యకలాపాల నేపథ్యంలో కొనసాగుతున్న ఉన్నత స్థాయి భద్రతా చర్యలు, నిరంతర జాగ్రత్తల దృష్ట్యా, ఇటువంటి చర్యలు ప్రజా భద్రతను ప్రమాదంలోకి నెట్ట వచ్చని ఏదైనా అత్యవసర పరిస్థితికి స్పందించడాన్ని సంక్లిష్టం చేయవచ్చని అభిప్రాయంతో ముందస్తు చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. అలాగే ఈ ఆదేశాన్ని ఉల్లంఘించిన వ్యక్తులు ఎంతటి వారు అయినా సంబంధిత చట్టాల కింద చట్టపరమైన చర్యలను ఎదుర్కోవలసి ఉంటుందని, బాణాసంచాపై నిషేద ఆదేశం వెంటనే అమలులోకి వస్తుందని, తదుపరి ఆదేశాల వరకు కొనసాగుతుందని సీవీ ఆనంద్ స్పష్టం చేశారు.

## కాల్పుల విరమణ నేపథ్యంలో ఐపీఎల్ పై అందరి దృష్టి

న్యూ ఢిల్లీ, మే 10 (తీన్మార్ న్యూస్): ఇండియా, పాకిస్తాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. అమెరికా పెద్దన్న పాత్రతో రెండు దేశాలు సైనిక చర్యలను నిలిపివేశాయి. ఇక నుంచి చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించుకుంటాం అని ఇప్పటికే భారత్ ప్రకటించేసింది. ఈ క్రమంలోనే దేశంలో ఉద్రిక్త పరిస్థితులు తగ్గిపోయాయి సాధారణ స్థితికి వచ్చింది. ఇండియా- పాక్ మధ్య కాల్పుల విరమణ అమలులోకి వచ్చినట్లు శనివారం సాయంత్రం 5 గంటలకు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రకటించారు. ఇక అందరి దృష్టి ఇప్పుడు ఐపీఎల్ పై పడింది. రెండు రోజులుగా ఆగిన మ్యాచులు మళ్లీ ప్రారంభం కాబోతున్నాయి. వారం రోజులు వాయిదా వేసిన బీసీసీఐ ఇప్పుడు మళ్లీ కొత్త షెడ్యూల్ పై కసరత్తు ప్రారంభించింది. దీంతో ఐపీఎల్ 2025 త్వరలో ప్రారంభం కానున్నట్టు తెలుస్తోంది. వేదికల విషయంలో ఎలాంటి గందరగోళం లేకుండా ఆగిపోయిన చోటే మళ్ళీ ఐపీఎల్ రీ స్టార్ట్ కావడం ఖాయంగా కనిపిస్తుంది. ఈ నేడో లేదా రేపు అధికారిక ప్రకట వచ్చే



అవకాశం ఉంది. ఐపీఎల్ ఎప్పుడు మొదలైనా ఎక్కడ నుంచి ఆగిపోయిందో అక్కడ నుంచి ప్రారంభం కానుంది. పంజాబ్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగబోయే మ్యాచ్ మళ్ళీ మొదటి నుంచి ప్రారంభం కానుంది. ఇరు జట్ల మధ్య గురువారం (మే 7) మ్యాచ్ ప్రారంభమైంది. ఈ మ్యాచులో టాస్ గెలిచి పంజాబ్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. 10.1 ఓవర్లలో వికెట్ నష్టానికి 122 పరుగులు చేసి పటిష్ట స్థితిలో నిలిచింది. ఈ క్రమంలో బ్లాక్ ఔట్ ప్రకటించడంతో మ్యాచ్ మధ్యలో నిలిచిపోయింది. ఈ రెండు జట్ల మధ్య పున ప్రారంభం కానున్న మ్యాచ్ లో మరల టాస్ వేసి మొదటి ఫ్రెష్ గా స్టార్ట్ చేయనున్నారని సమాచారం. గురువారం (మే 7) హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ ను నిలిపి వేశారు. పాక్ ఆకస్మిక దాడుల నేపథ్యంలో మ్యాచ్‌ను అర్ధాంతరంగా రద్దు చేశారు. ధర్మశాలలో బ్లాక్ అవుట్ (పూర్తిగా విద్యుత్ నిలిపివేత) ప్రకటించడంతో మధ్యలోనే మ్యాచ్ ఆగిపోయింది. తక్షణమే ప్రేక్షకులను స్టేడియం వీడి వెళ్లిపోవాలని సూచించారు. పాక్ భీకర దాడులకు పాల్పడుతుండటంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మ్యాచును రద్దు చేస్తున్నట్లు ఐపీఎల్ నిర్వహకులు ప్రకటించారు. హై సెక్యూరిటీ మధ్య ఇరు జట్ల ఆటగాళ్లను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం

### ఇదొక సువర్ణ అవకాశం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా, మే 10 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చని ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు

**అభ్యర్థుల అర్హతలు**

ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60% మార్కులతో

ఐటీఐ డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్) డిప్లొమా (సివిల్, బి.టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన అర్హత

**దరఖాస్తు విధానం**

దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్ను 2025 మే 5 నుండి మే 17 వరకు మీ సేవా కేంద్రాల ద్వారా మాత్రమే రూ. 100/- చెల్లించి పొందవచ్చు.

దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 17.05.2025 (మీ సేవ కేంద్రాల్లో మాత్రమే)

**ఫీజు వివరాలు**

OC అభ్యర్థులకు రూ.10,000/-, BC అభ్యర్థులకు రూ.5,000/- SC/ ST అభ్యర్థులకు రూ.2,500/- లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని అర్హత కలిగినటువంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల అయినటువంటి ఈ నోటిఫికేషన్ ని సద్వినియోగ పరుచుకోవాలని అట్టి ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు.

# సజావుగా కొనుగోలు ప్రక్రియ

### అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్





జనగామ జిల్లా, మే 10 (తీన్మార్ న్యూస్): రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. శుక్రవారం రఘునాథ్ పల్లి మండలం కిలా షాపూర్, జాఫర్ గూడెం, అశ్వరావు పల్లి, వెల్ది, గోవర్ధనగిరి లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించి కొనుగోలు కి సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంకు తేమశాతం రాగానే కొనుగోలు ప్రక్రియ మొదలవ్వాలని ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని సరిపడా టార్పాలిన్ లను,గన్ని సంచులను అందుబాటులో ఉంచుకోవాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి అనుగుణంగా.. లారీలను ముందస్తుగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్,సివిల్ సప్లై అధికారులు, మండల తహసీల్దార్ పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను పరిశీలించిన జిల్లా కలెక్టర్



వరంగల్ జిల్లా, మే 10 (తీన్మార్ న్యూస్): వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సానికొమ్ము రమేష్



ములుగు, మే 10 (తీన్మార్ న్యూస్): ఈరోజు ములుగు మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన పోరిక గోపి నాయక్ అనారోగ్య కారణంతో ఇటీవలే చనిపోవడం జరిగింది. ఈరోజు బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆ గ్రామానికి వెళ్లి చనిపోయిన పోరిక గోపి నాయక్ కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 5,000/- రూపాయలు ఆర్థిక సాయం అందించారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ శక్తితో మహిళల సాధికారికత, బాలికల భద్రత.. భరోసా

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, మే 10 (తీన్మార్ న్యూస్): మిషన్ శక్తి ద్వారా జిల్లాలోని బాల,బాలికలకు భద్రత, భరోసా కల్పించడంతోపాటు మహిళల సాధికారత కోసం వివిధ అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ శాఖ ద్వారా మహిళలు సామాజిక,ఆర్థిక సాధికారతను ప్రోత్సహించడం కోసం క్షేత్రస్థాయిలో మహిళా చైతన్యానికి జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు (395) అవగాహన కార్యక్రమాలను చేపట్టి.. తద్వారా జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య, గ్రామ సమాఖ్య సభ్యులకు గాను మొత్తం (31,247) మందికి మహిళా సాధికారతకు కావల్సిన అన్ని ప్రభుత్వ పథకాల గురించి విస్తృతంగా అవగాహన కల్పించామన్నారు. అలాగే బాల బాలికల సంరక్షణ, అభివృద్ధి, రక్షణ కోసం వివిధ చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాలికలు ఉపయోగించిన శానిటరీ నాప్కిన్స్ ని చెత్త డబ్బాల్లో వేయటం వల్ల నాప్కిన్లోని ప్రమాదకరమైన రసాయనాల కారణంగా ఆరోగ్య సంబంధిత సమస్యలు తలెత్తకుండ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలికల కోసం ఇన్సినరేటర్లను జిల్లాలోని ప్రతి పాఠశాల, కళాశాలల్లో ఏర్పాటు చేశామన్నారు. జిల్లా సంక్షేమ అధికారిణి, జిల్లా హబ్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ (%ణఎజుఔ%) నిర్వహించిన బేటీ బచావో - బేటీ పడావో (%దీదీదీూ%) కార్యక్రమం కింద జిల్లాలోని (12) కేజీబీవీలు, మోడల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, సాంఘీక సంక్షేమ కళాశాలలు, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, ఎస్టీ డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల కోసం రుతుక్రమ సంరక్షణకు శానిటరీ నాప్కిన్ లను దహనం చేసే ఇన్సినరేటర్ (దహన యంత్రం) లను ఏర్పాటు చేసామన్నారు. అంతే కాకుండా.. బాలికల భద్రత, రక్షణ, రుతుచక్ర పరిశుభ్రత, పౌష్టికాహారం తీసుకోవడం, తదితర అంశాల పైన అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. బాలికల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అత్యంత జాగ్రత్తగా వీటిని ఏర్పాటు చేయడం వల్ల ఎంతో మంది విద్యార్థినులకు ప్రయోజనం చేకూరిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.



**ఇన్సినరేటర్ మాకు చాలా ఉపయోగకరం**

ఈ శానిటరీ నాప్కిన్స్ దహన యంత్రాన్ని మేము బాగా ఉపయోగించుకుంటున్నాం. ఒకప్పుడు వాడిన నాప్కిన్ లను చెత్త డబ్బాల్లో వేసేవాళ్ళం. దాంతో దుర్వాసన వచ్చేది. కానీ ఇప్పుడు ఈ యంత్రాన్ని వినియోగించుకుంటూ ఆరోగ్యవంతంగా ఉన్నాం.

- సీహెచ్. వినిత, 9వ తరగతి విద్యార్థిని, కేజీబీవీ, లింగాల ఘనపురం

**సురక్షితంగా ఉంటున్నాం**

ఈ ఇన్సినేరేటర్ వాడకంతో మాకు ఎలాంటి ఆరోగ్య సంబంధిత సమస్యలు తలెత్తకుండా సురక్షితంగా ఉంటున్నాం.

- ఏ. తేజ శ్రీ, 9వ తరగతి విద్యార్థిని, కేజీబీవీ, పాలకుర్తి

**జిల్లా కలెక్టర్ కి ధన్యవాదాలు**

విద్యార్థినులు ఉపయోగించే శానిటరీ నాప్కిన్స్ అందులో వేసి కాల్చడం జరుగుతుందని... దీంతో పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటున్నాయని . వీటిని ఏర్పాటు చేయడంలో ప్రత్యేక చొరవ చూపిన కలెక్టర్ కి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు .



# రింగ్ రోడ్డుకు భూములిచ్చిన రైతులకు పరిహారం చెల్లించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ జిల్లా, మే 10 (తీన్మార్ న్యూస్): ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి భూములు అందజేసిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలసి ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటులో భూముల అందజేసిన రైతులకు నష్టపరిహారం చెల్లింపు పురోగతి, దామెర చెరువు సుందరీకరణ, పైడిపల్లి లో స్పోర్ట్ సిటీ ఏర్పాటు, నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో దయాలసిస్ సెంటర్ అభివృద్ధి తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్లోని నాయుడు పెట్రోల్ పంప్ నుండి ఏనుమాముల మార్కెట్ వరకు వయా తిమ్మాపూర్ 13 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించి రైతులు అందించిన భూములకు ఇంకను పెండింగ్ లో ఉన్న పరిహారాన్ని ఖిలా వరంగల్, ఉర్స్, ఏనుమాముల ప్రాంత రైతులకు వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు. కుడా ఆధ్వర్యంలో దామెర చెరువును సుందరీకరణ, అభివృద్ధి చేయనున్న దృష్ట్యా చెరువు ను ఇరిగేషన్ శాఖ నుండి కుడాకు బదలాయింపుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పైడిపల్లి లో వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించుటకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న దయాలసిస్ సెంటర్ ను మరింత అభివృద్ధి చేయుటకు గాను ప్రతిపాదనలు సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి కూడా పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీంరావు, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి శంకర్, ఆసుపత్రి పర్యవేక్షకులు మోహన్ దాస్, తహశీల్దార్లు, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భద్రతకు అన్ని పార్టీలు ఐక్యంగా నిలవాలి : రాజ వర్ధన్ రెడ్డి పిలుపు



పెద్దమందడి, మే 10 (తీన్మార్ న్యూస్) పెద్దమందడి మండలం అల్వాల్ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ఉగ్రవాదం దేశానికి పెను సవాలుగా మారిందని, దాన్ని అణచాల్సిన సమయం ఇదేనన్నారు. పహోల్గాం దాడులకు ప్రతిగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమై, సైనికుల ధైర్యసాహసాలను ప్రపంచానికి చూపించిందన్నారు. మహిళా సైనికుల పాత్ర గర్వకారణమన్నారు. దేశ సమగ్రతకై పార్టీలకతీతంగా మద్దతు అవసరమని, కాంగ్రెస్ పార్టీ కేంద్ర చర్యలకు సంపూర్ణ మద్దతునిస్తోంది అని చెప్పారు.

# ప్రాచీన కళలను కాపాడుదాం : దుద్దిళ్ళ శ్రీను బాబు



కాటారం, మే 10 (తీన్మార్ న్యూస్): శుక్రవారం రోజు కాటారం మండలం గారేపల్లి చిరుతల రామాయణ కళబృందం వారిచే నిర్వహిస్తున్న చిరుతల రామాయణంలో నేడు శ్రీరామ పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా మన ప్రియతమ నాయకులు దుద్దిళ్ళ శ్రీను బాబు గారు పాల్గొని ప్రజలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ ప్రాచీన కళలను సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత మనందరిమిద ఉందని అన్నారు. కాటారం మండలం గారేపల్లిలో చిరుతల రామాయణ నాటక ప్రదర్శన చేస్తున్న కళాకారులందరికీ అభినందనలు తెలిపారు. రామాయణం మహాభారతం మానవ జీవనంలో భాగమని. ఇలాంటి కళలు భవిష్యత్తు తరాలకు తెలియజేసే విధంగా ఇటువంటి నాటకాలకు సహకరిస్తున్న గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా ఏకాశిలా కోఆపరేటివ్ సొసైటీ ర్యాలీ



హనుమకొండ, మే 10 (తీన్మార్ న్యూస్): ఏకాశిలా కోఆపరేటివ్ సొసైటీ మరియు ఏకాశిలా అభివృద్ధి సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిన్న టి రోజు సాయంత్రం ఆపరేషన్ సిందూర్ కు మద్దతు పలుకుతూ 120 మంది సభ్యులతో ర్యాలీని ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్య కార్యదర్శి గోపు సుధాకర్ ఒక ప్రకటన లో తెలియ చేసారు. ఆపరేషన్ సిందూర్ - పాకిస్తాన్, పరేషాన్ అని, భారత్ మాతాకీ జై అని, జై జవాన్ - జై కిసాన్ అని, భారత సైన్యానికి మా మద్దతు అని నినాదా లు చేస్తూ ఏకశిలా కోఆపరేటివ్ సొసైటీ నుండి అ దాలత్ దగ్గరి అమరవీరుల స్తూపం వద్దకు 120 మంది సభ్యులు మహిళలతో పాటు విద్యార్థులు కూడా పాల్గొని సైనికుల ధైర్య సాహసాలను, వారి రణ నీతిని, వారి సామర్థ్య పాటవాలను కీర్తిస్తూ ర్యాలీ లో ఉత్సాహంగా పాల్గొన్నారని అధ్యక్షులు %×ూఖ% రెడ్డి కృతజ్ఞతా పూర్వకంగా పేర్కొన్నారు. ర్యాలీ విజయవంతం చేసినందుకు గాను కార్యవర్గ సభ్యులు పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపినారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ఐజెయు అంతిమ లక్ష్యం

**తెలంగాణలో జర్నలిస్టుల సమస్యలపై అద్భుత ఫలితాలు**

**జర్నలిస్టుల కుటుంబాలకు 22 కోట్ల సహాయం**

**టియుడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి నిరంతర కృషి**



మహబూబునగర్, మే 10 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్రంలోని అతిపెద్ద జర్నలిస్టు యూనియన్ పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుంది. దాదాపు 67 సంవత్సరాల చరిత్ర కలిగిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సుదీర్ఘకాలం జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటాలు కొనసాగిస్తూ జర్నలిస్టుల హక్కులను డిమాండ్లను సాధించుకోవడంలో ముందంజలో ఉంది తెలంగాణ రాష్ట్రంలో విడతలవారీగా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి మంజూరు చేసిన 42 వేల కోట్ల రూపాయలకు బ్యాంకుల నుంచి వస్తున్న వడ్డీని జర్నలిస్టుల కుటుంబాలకు ఖర్చు చేయడం విశేషం ఫిక్స్ డిపాజిట్ ద్వారా జర్నలిస్టుల సంక్షేమ నిధి వడ్డీ డబ్బులను దాదాపు ఇప్పటివరకు 22 కోట్ల రూపాయలను వివిధ కారణాల చేత విధి నిర్వహణలో మరణించిన జర్నలిస్టు కుటుంబాలు వివిధ ప్రమాదాలతో గాయపడ్డ కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడమే కాక మరణించిన జర్నలిస్టు కుటుంబంలో భార్యకు నెలకు ₹3,000 పెన్షన్ ఐదు సంవత్సరాలపాటు చెల్లిస్తూ జర్నలిస్టుల పిల్లలకు ట్యూషన్ ఫీజు కింద ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడం టి యు డబ్ల్యూ జె (ఐ జే యు) అంతిమ లక్ష్యంగా పనిచేయడం జర్నలిస్టు కుటుంబాలలో వెలుగులు నింపుతుంది తెలంగాణ టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాసత్అలీ ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు బాధ్యతగా భరోసా కల్పిస్తూ ధైర్యాన్ని నింపడంలో ఆయన కృషి పలువురు జర్నలిస్టులు అభినందిస్తున్నారు. గత పది సంవత్సరాల నుంచి జర్నలిస్టుల సమస్యలు మరుగున పడిపోయాయని ఇటీవల రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో జర్నలిస్టుల సమస్యలను ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినప్పటికీ ఇప్పటికీ అమలు చేయకపోవడం వల్ల టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాసత్అలీ.తో పాటు రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి సమక్షంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పలు జర్నలిస్టు సమస్యలపై చర్చించారు. అంతే కదా రాష్ట్రంలో దాదాపు 38 మంది జర్నలిస్టు కుటుంబాలు ఇటీవల వివిధ కారణాల చేత మరణించడం కొంతమంది జర్నలిస్టులు అనారోగ్యాలకు గురైన కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేయించడంలో టియుడబ్ల్యూజే యూనియన్ పాత్ర కీలకం ముఖ్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పడి 16 నెలల సమయం గడిచినా కూడా జర్నలిస్టులు న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి దృష్టికి యూనియన్ నాయకులు తీసుకపోవడం హర్షించదగ్గ విషయం రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను ఇప్పటివరకు ఇవ్వకపోవడం గతంలో ఉన్న కార్డులను రెన్యువల్ పేరుతో కాలయాపన చేస్తున్నారని అదేవిధంగా అర్హులైన జర్నలిస్టు కుటుంబాలకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకపోవడం జరిగింది. తెలంగాణ ప్రెస్అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పై మంత్రికి వినతి పత్రాన్ని కూడా ఇచ్చారు. నేటి సమాజంలో జర్నలిస్టుల వృత్తి అత్యంత కీలకమైనప్పటికీ గత ప్రభుత్వాల అసమర్థత వల్ల జర్నలిస్టుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. ప్రాణాలను లెక్కచేయకుండా తమ వృత్తి ధర్మాన్ని న్యాయంగా జీతభత్యాలు లేకుండా నిర్వర్తిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్నది ఉన్నట్లు లేనిది లేనట్లు పత్రికల ద్వారా టీవీ ప్రసారాల ద్వారా తెలియజేయడంలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయం ముఖ్యంగా గ్రామీణ మండల కేంద్రాలలో నియోజకవర్గాలలో పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక ఆటుపోటులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాంటి జర్నలిస్టుల ను ఆదుకోవడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్) ఈ రాష్ట్రంలో ఏకైక జర్నలిస్ట్ యూనియన్ గా పేరు పొందుతుంది. ఎంతోమంది జర్నలిస్టులు ఆణిముత్యాలుగా పనిచేస్తూ తమ జీవితాలను తమ వృత్తికి అంకితం చేస్తున్న జర్నలిస్టుల పట్ల మానవత దృక్పథంతో ఆదుకోవడంలో జర్నలిస్టు సంఘం (ఐ జేయు) కే దక్కింది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఇప్పటివరకు 12 మంది జర్నలిస్టులకు ఆర్థిక సహాయం రాష్ట్ర కార్యదర్శి మధు గౌడు కృషి పట్టుదల తో ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవడం విశేషం. దశాబ్దాల కాలం నుంచి జర్నలిస్టుల పై జరుగుతున్న దాడులకు అరికట్టేందుకు నిరోధక హై పవర్ కమిటీ తో పాటు వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ. వెజ్ బోర్డు సిఫారసులను పర్యవేక్షించే త్రైమాక్షిక కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని యూనియన్ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయారు. దేశంలో ఇతర రాష్ట్రాలలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో ఐజేయు యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు అద్భుతంగా అమలవుతున్నాయి. అందువల్లనే తెలంగాణ లో జర్నలిస్టుల సంక్షేమం బేష్ గా ఉందని చెప్పవచ్చు. హైదరాబాదులో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతులు మీదుగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ఐజెయు అధ్యక్షులు విరాసత్ అలీ. ప్రధాన కార్యదర్శి కె .రామ్ నారాయణ .రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్. శ్రీకాంత్ రెడ్డి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్ చిన్న మధ్యతరహా పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు. తదితర జర్నలిస్ట్ బృందం కలిసి జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. అనుక్షణం మీకోసం మేమున్నాం అంటూ తెలంగాణ ఐ జెయూ జర్నలిస్టు సంఘం జర్నలిస్టుల కష్టాలలో నష్టాలను తెలుసుకొని పరిష్కరించడంలో తమకంటూ చాటిలేరని ముందుకు సాగడం గర్వించదగ్గ విషయం ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు రాబోయే రోజుల్లో జర్నలిస్టుల కోసం టి యు డబ్ల్యూ (జే ఐ యు) కృషి చేయాలని తెలంగాణలోని జర్నలిస్టు లోకం కోరుకుంటుంది.

# లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మే 10 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అర్హులైనల అభ్యర్థులు తెలంగాణలోని అన్ని మీ సేవా కేంద్రాలలో లైసెన్స్ సర్వేయర్ శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయకోవచ్చని, ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు

**అభ్యర్థుల అర్హతలు**

ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60% మార్కులతో ఐటీఐ డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్), డిప్లొమా (సివిల్), బి.టెక్ (సివిల్), లేదా ఇతర సమానమైన అర్హత

**దరఖాస్తు చేయు విధానం**

దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టర్స్ మే 5 నుండి మే 17 వ తేదీ వరకు మీ సేవా కేంద్రాలలో మాత్రమే రూ 100/- చెల్లించి పొందవచ్చునని అన్నారు.

దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 17.05.2025 (మీ సేవ కేంద్రాల్లో మాత్రమే)

**ఫీజు వివరాలు**

OC అభ్యర్ధులకు రూ.10,000/-, BC అభ్యర్ధులకు రూ.5,000/- SC/ ST అభ్యర్థులకు రూ.2,500/- లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని... అర్హత కలిగిన అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ స్పష్టంచేశారు.

# భారత సైన్యానికి సెల్యూట్ చేస్తున్నా

**సి.పెంటన్న యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దమందడి**



పెద్దమందడి, మే 10 (తీన్మార్ న్యూస్): కాశ్మీర్ లోయలో అమాయక ప్రజలను పొట్టన పెట్టుకున్న పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను మట్టి కరిపించి, ఉగ్రవాద శిబిరాలను నేలమట్టం చేసిన భారత సైన్యానికి ఒక భారతీయుడుగా సెల్యూట్ చేస్తున్నానని పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సి.పెంటన్న యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిఓకే లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు అనేక సంవత్సరాలుగా స్తావరాలను ఏర్పాటు చేసుకొని కాశ్మీర్ లోయలో అలజడలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. భారత సైన్యం ఎంతో ధైర్య సాహసాలను ప్రదర్శించి ఉగ్రవాద శిబిరాలపై విజయవంతంగా దాడులు నిర్వహించడం అభినందనీయమన్నారు. పాకిస్తాన్ నుండి వచ్చే ఎలాంటి చర్యలకైనా ఎదుర్కొనే శక్తి భారత సైన్యానికి ఉందని, భారత్ సైన్యం ముందు పాకిస్తాన్ ఆటలు సాగవు అని ఎద్దేవా చేశారు. పహాల్గం దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుందని, పాకిస్తాన్ ఉగ్రవాద స్తావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరిట భారత సైనికులు వైమానిక దాడులు నిర్వహించి విజయం సాధించడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ సమయంలో దేశం మొత్తం సైన్యానికి అండగా నిలవాలని, ప్రతి ఒక్కరు పార్టీల కతీతంగా మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ పెద్దమందడి మండల అధ్యక్షుడు సి.పెంటన్న యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మండలంలో రోడ్లపై ఇసుకలారీల నిలుపుదల అరికట్టండి

**స్థానిక తాహాసిల్దార్, ఎస్సై ప్రత్యేక చొరవ తీసుకోవాలి**

**ఎన్ హెచ్ ఆర్ సి. జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసచారి విజ్ఞప్తి**



మంగపేట,మే 10 (తీన్మార్ న్యూస్): మంగపేట మండలంలో ఇసుక లారీల వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లపై లారీలను నిలపడం వల్ల మండల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అక్కడక్కడ రోడ్లకు రెండు వైపులా లారీలను నిలుపుదల చేయడంతో ఇతర ప్రయాణికులు చాలా అవస్థలు పడుతున్నారని, రాత్రిపూట లారీలు తాకడంతో చాలా గేదేలు చనిపోతున్నాయని, ఇసుక లారీల వల్ల మండలంలో రోడ్ల పరిస్థితి చూస్తే చాలా భయాందోళనకరంగా ఉందని ఆయన తెలిపారు. ఈ వ్యవహారంలో అధికారులు కూడా అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజల సౌకర్యార్థం తగు చర్యలు తీసుకోవల్సిన సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రాకపోకలకు అంతరాయం లేకుండా చేయాలని, ప్రమాదాలను అరికట్టాలని, ఈ విషయంలో స్థానిక మంగపేట మండల తాహసిల్దార్, స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ విషయాన్ని త్వరలో గౌరవ ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల అధ్యక్షులు శ్రీను, ప్రధాన కార్యదర్శి సంపత్, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నచ్చిన సబ్జెక్టు ఎంచుకోవాలి: టీజీవీపీ జిల్లా కార్యదర్శి కేదార్నాథ్



వనపర్తి మే 10 (తీన్మార్ న్యూస్) వనపర్తి: పదవ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులు తమకు నచ్చిన సబ్జెక్టును ఎంచుకుని భవిష్యత్తును ఆ దిశగా నిర్మించుకోవాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) వనపర్తి జిల్లా కార్యదర్శి ఉడుత కేదార్నాథ్ యాదవ్ సూచించారు. శనివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, కళాశాలల్లో అడ్మిషన్ తీసుకునే ముందు అక్కడి ఆధ్యాపక బృందం, వసతి, హాస్టల్ సదుపాయాలను పరిశీలించాలి అని తెలిపారు. అవసరమైన సదుపాయాలు లేని కళాశాలల్లో చేరి సర్టిఫికెట్లు తీసుకుని ఇబ్బందులు పడకూడదని ఆయన హెచ్చరించారు. విద్యార్థులకు అవసరమైతే టీజీవీపీ హెల్ప్ లైన్ నెంబర్లు 7386820819, 9959395310 ద్వారా సలహాలు పొందవచ్చని తెలిపారు.

# అందాలోటీలపై అక్కసు ఎందుకో

**రాష్ట్రప్రతిష్టను దెబ్బతీస్తున్న కవిత.. భువనగిరి ఎంపి చామలవిమర్శలు**



హైదరాబాద్, మే 10: రాష్ట్ర ప్రతిష్టను ఎమ్మెల్సీ కవిత దెబ్బ తీయాలని చూస్తున్నారని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. మిస్ వరల్డ్ పోటీలపై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రతి అంశాన్ని రాజకీయం చేయాలని చూస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం కేవలం ఒక ఫెలిసేటేటర్ మాత్రమేనని ఆయన అన్నారు. రాష్ట్రం చాలా సేఫెస్ట్ ప్లేస్ అని, తెలంగాణలో పెట్టు-బడులు పె-÷-టటొ-చ్చని, తెలంగాణలో ఇంత పెద్ద ఈవెంట్ చేయాలన్న ఉద్దేశ్యంతోనే నాలుగు నెలల క్రితం తెలంగాణను ఈ ఈవెంట్ కోసం ఎంపిక చేశారని ఆయన తెలిపారు. తెలంగాణ మీద నమ్మకంతో ఇక్కడ ఈవెంట్ పెట్టు-కున్నారన్నారు. ఈ రోజు మిస్ వరల్డ్ లిమిటె-డ్ అనే కంపెనీ ఇక్కడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆ కంపెనీ ఏదైనా నిర్ణయం తీసుకొని ఈ ఈవెంట్ను పోస్ట్ ఫోన్ చేయాలనుకుంటే తెలంగాణ ప్రభుత్వం వారికి సహకరిస్తుందని, వాళ్లు పోటీ-లు నిర్వహించాలని అనుకున్నప్పుడు మనం వాటిని పోస్ట్ పోన్ చేయలేమని ఆయన స్పష్టం చేశారు. 105 దేశాల నుంచి మిస్ వరల్డ్, మిస్ కంట్రీ-స్ వచ్చి ఇక్కడ మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొంటు-న్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే వాళ్లతో పాటు- వాళ్ల కుటు-ంబ సభ్యులు మొత్తం కలిపి ఒక మూడు నుంచి నాలుగు వందల మంది డెలిగేట్స్ తెలంగాణలో ఉన్నారని ఆయన చెప్పారు. వీళ్లతో పాటు- ఈవెంట్ నడిపించే స్పాన్సర్షిప్ చాలా మంది ఇక్కడే ఉన్నారని, వాళ్లు తీసుకోవాల్సిన నిర్ణయమని ఆయన చెప్పుకొచ్చారు. రాజకీయం చేయాలన్న దురుద్దేశం నుంచి దూరంగా ఉండి వాస్తవాలు మాట్లాడాలని ఎంపి చామల ఎమ్మెల్సీ కవితకు ఆయన సూచించారు.

# 11వ రోజుకు చేరుకున్న భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు






వరంగల్, మే 10 (తీన్మార్ న్యూస్): చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో గత పదకొండు రోజులుగా ఎంతో వైభవంగా నిర్వహింపబడుతున్న శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు శనివారం చక్రతీర్థోత్సవం (చక్రస్నానం), ధ్వజ అవరోహణం, ఘటాభిషేకం పుష్పయాగంతో సుసంపన్నమయ్యాయి. అమ్మవారికి ఉదయం గం. 04-00లకు నిత్యాహ్నికం పూర్తిచేసిన తర్వాత స్నపనవిధి విశేష పూజాదికములు నిర్వహించి అమ్మవారికి చూర్ణోత్సవం జరిపారు. ఈ రోజు సువాసినీమణులు (ముత్తయిదువలు) అందరూ కలసి జరిపిన చూర్ణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. అమ్మవారి అభిషేకానికి పసుపుకొమ్ములు, సుగంధ ద్రవ్యాలు అన్నీ ఒకచోట చేర్చి తిరగలిలో వేసి ముత్తయిదువలు విసిరి అమ్మవారికి ఒక పాత్రలో సమర్పించారు. ఈ చూర్ణాన్ని చక్రతీర్థోత్సవంలో మరియు అమ్మవారికి నలుగు పిండిగా ఉపయోగించి స్నపనం జరుపుతారు. చక్రతీర్ణోత్సవం (చక్రస్నానం) ముఖ్య అర్చకులు శ్రీ చెప్పెల వెంకటనాగరాజ శర్మ నేతృత్వంలో వైభవంగా నిర్వహింపబడింది. దర్శించిన భక్తులు ఒక దివ్యానుభూతికి లోనయి ఆనంద పరవశులయ్యారు, అనంతరం భేరీతాడనం జరిపి ధ్వజావరోహణం చేశారు. బ్రహ్మోత్సవ నిర్వహణలో అధికారుల, అర్చకుల, భక్తులు లేదా తదితరులెవ్వరివల్లనైనా జ్ఞాతాజ్ఞాతంగా జరిగిన పొరపాట్లు లేదా న్యూనాతరిక్త దోషాలవల్ల సంక్రమించే పాపం తొలగిపోయి బ్రహ్మోత్సవ సంపూర్ణ సాంగత్వం కలిగి భక్తులందరికీ శుభాలు ప్రాప్తింపజేయడానికి శాస్త్రంలో చెప్పబడిన ప్రకారం అమ్మవారికి శతఘటాభిషేకం జరిపి రాత్రి పుష్పయాగం నిర్వహించారు. పుష్పయాగంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు. శాస్త్రంలో చెప్పబడిన మేరకు పుష్పయాగంలో అమ్మవారికి అర్చకులు పదిసార్లు జరిపిన దశార్చనారాధన భక్తులకు అనిర్వచనీయమైన అనుభూతిని ప్రసాదించింది. ఈ రోజు కార్యక్రమాలకు ఉభయదాతలుగా శ్రీ లక్ష్మీదేవి అసోసియేట్స్, హైదరాబాదు వారు వ్యవహరించారు. ఈ రోజు శ్రీ భద్రకాళీ దేవస్థానం, వరంగల్ వారి ఆధ్వర్యవములో నిర్వహింపబడుతున్న శ్రీ భద్రకాళీ సాంగవేద ఆగమ సంస్కృత విద్యాలయాన్ని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతి వారి అనుబంధ విద్యా సంస్థగా గుర్తింపు ఇవ్వడానికి విశ్వవిద్యాలయం ప్రతినిధి బృందం ప్రొ. వేదాంతం విష్ణుభట్టాచార్య వారి నేతృత్వంలో ప్రొ. రమేష్బాబు, డా. కళ్యాణశాస్త్రి లు ఈ రోజు వేదపాఠశాలను సందర్శించి వేదపాఠశాల స్థితిగతులను పరిశీలించి వెళ్ళారు. ఆలయ సహాయ కమీషనర్ ఈ. ఓ శేషభారతి మాట్లాడుతూ శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన అధికార, అనధికార ప్రముఖులు, దాతలు, భక్తులు, కులసంఘాలు ముఖ్యంగా ఎలక్ట్రానిక మరియు ప్రింట్ మీడియా వారికి ధన్యవాదాలు తెలిపారు.

# కార్యదర్శులపై పని భారం నిజమే

హైదరాబాద్, మే 10 (తీన్మార్ న్యూస్): గ్రామ పంచాయతీ కార్యదర్శుల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరిస్తామని మంత్రి సీతక్క అన్నారు. ఆర్థిక పరమైన డిమాండ్లను కొంత సమయం తీసుకున్నా మిగతా వాటిని వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. శనివారం హైదరాబాద్ అంబర్ పేటలో నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం గ్రామ పంచాయతీ కార్యదర్శుల చేతుల్లో ఉందనేది వాస్తవం అన్నారు. సమస్యల పరిష్కారానికి త్వరలోనే అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని ఈ సమీక్షకు కార్యదర్శుల సంఘం నేతలను ఆహ్వానిస్తామని చెప్పారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధమైన నిర్ణయాలతో గ్రామాల్లో వీఆర్ఏ, వీఆర్వోల వ్యవస్థ రద్దయిందని దాంతో వారి పని భారం కూడా కార్యదర్శులపైనే పడుతోందని అలాగే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగకపోవడంతో ఆ పని ఒత్తిడి కూడా కార్యదర్శులపైనే ఉందని సీతక్క అన్నారు. బీసీలుకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే స్థానిక సంస్థలకు ఎన్నికలు ఆలస్యం జరిగిందని త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులకు సర్వీస్ యాడింగ్, అక్రిమెంట్ లు, రెగ్యులరైజేషన్ లతో వారి సమస్యల పరిష్కారం చూపుతామన్నారు. చెక్ పవర్ విషయంలో సమీక్ష చేసి కార్యదర్శుల ఉద్యోగ భద్రతను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకుంటామన్నారు. ఏదైనా సమస్యలు వస్తే పై అధికారులు లేదా తన దృష్టికి తీసుకురావాలన్నారు. పంచాయతీరాజ్ శాఖలో 93 వేల మంది ఉద్యోగులు, ఇతర సిబ్బంది అందరికీ గ్రీన్ చానల్ ద్వారా జీతాలు ఇవ్వ%జు%బోతున్నామని చెప్పారు. పెండింగ్ బిల్లలను క్లియర్ చేస్తామని భరోసా ఇచ్చారు.

# నేడు విడుదలకానున్న ఈఏపీసెట్ ఫలితాలు




హైదరాబాద్, మే 10 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఈఏపీసెట్ పలితాలు నేడే (ఆదివారం) విడుదల కానున్నాయి. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్లోని తన నివాసంలో ఫలితాలను రిలీజ్ చేస్తారు. జేఎన్టీయూ, ఉన్నత విద్యాశాఖ అధికారులు ఈఏపీసెట్ ఫలితాల విడుదల కార్యక్రమంలో పాల్గొననున్నారు. విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను విడుదల అధికారులు వెల్లడిస్తారు. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా కోర్సుల్లో అడ్మిషన్లకు ఈఏపీసెట్ ఎంట్రన్స్ ర్యాంకుల ఆధారంగా కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 29 నుంచి మే 4 వరకు ఈఏపీసెట్ పరీక్షలు జరిగాయి. ఏప్రిల్ 29, 30వ తేదీల్లో అగ్రికల్చర్-ఫార్మసీ విభాగం పరీక్షలు జరగగా మే 2, 3, 4 తేదీలో ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు జరిగాయి. ఇంజనీరింగ్కు 2,20,327 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 2,07,190 మంది పరీక్షకు హాజరయ్యారు. అగ్రికల్చర్ విభాగంలో 86,762 మంది దరఖాస్తు చేసుకోగా 81,198 మంది హాజరయ్యారు. ఇప్పటికే ప్రాథమిక కీ విడుదల అయింది. ఈ ఏడాది కూడా జేఎన్టీయూ హైదరాబాద్ ఆధ్వర్యంలోనే ఈఏపీసెట్ పరీక్షలు జరిగాయి.

# ఊచకోత కోయాలని ఇస్లాం చెప్పిందా?



**న్యూఢిల్లీ, మే 10:** పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారతదేశ వ్యాప్తంగా పాకిస్థాన్‌పై ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్.. ఆపరేషన్ సింధూర్‌ని చేపట్టి పాక్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఇస్లాం పేరుతో పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఆయన మండిపడ్డారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉర్దూ జర్నలిస్ట్ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఒవైసీ పాల్గొన్నారు.భారత్‌ను మతప్రాతిపదికన విభజించాలని పాక్ ప్రయత్నిస్తోందని అన్నారు. భారత్‌లో 23 కోట్ల మందికిపైగా ముస్లింలు ఉంటున్నారని.. హిందూ, ముస్లింల మధ్య ఘర్షణను పాక్ కోరుకుంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్విజాతి సిద్ధాంతాన్ని మా పూర్వీకులు తిరస్కరించారని ఓవైసీ అన్నారు. ద్విజాతి సిద్ధాంతంపై ఏర్పడిన పాకిస్థాన్.. ఆఫ్ఘనిస్థాన్‌పై ఎందుకు దాడి చేస్తోందని, ఇరాన్ సరిహద్దుల్లో ఎందుకు బాంబులు వేస్తోందని, ఆఫ్ఘన్లు, ఇరానియన్లు ముస్లింలు కాదా? ఆయన ప్రశ్నించారు. పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తోందని, పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదన్నారు. భారత్‌లోని హిందువులు, ముస్లింల మధ్య విద్వేషాలు సృష్టించేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోందని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు.ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తోందని, పహల్గామ్‌లో అతికిరాతకంగా అమాయక ప్రజలను హతమార్చిందని విమర్శించారు. అందుకు ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో భారత సైనికులు సరైన సమాధానం ఇస్తున్నారని, పాక్ భారీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. దేవుడి దయ వల్లే మనమందరం భారత్‌లో జన్మించామని, పవిత్ర మాసంలో చిన్నపిల్లలు, అమాయకులను చంపే పాక్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదని అన్నారు. మాయకులను, చిన్నపిల్లలను చంపాలని ఇస్లాం చెప్పలేదని, ఇస్లాం పేరుతో పాక్ అసత్య ప్రచారం చేస్తోందని మండి పడ్డారు. పాక్ దాడులపై భారత్ వెనక్కి తగ్గేది లేదని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు అర్పిస్తారని అన్నారు. పాకిస్తాన్ ఆర్మీ మనదేశంలోని సామాన్యులను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతోందని, దానికి తగిన మూల్యం చెల్లిచుకుంటుందని ఒవైసీ అన్నారు. భారత జవానులకు మద్దతుగా మనమందరం ఉండాలని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. చచ్చే వరకు భారత భూమి కోసమే బ్రతకాలని ఎమోషనల్ అయ్యారు. ఈభూమ్మీద పుట్టడం మన అదృష్టమని అన్నారు. పాకిస్తాన్ ఆర్మీ జనాలను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతుందని, దానికి తగిన మూల్యం చెల్లించుకుంటుందని ఎంపీ అన్నారు. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ ఏమాత్రం వెనక్కి తగ్గదు. ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తుంది. అమాయకులను, చిన్న పిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు. అమ్మ కడుపులో నుండి ఈ భూమిపై పడినప్పుడు.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలి' అని ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ అన్నారు.

# మేమెవరి జోలికి వెళ్లం

## మా జోలికి వస్తే మాత్రం వదిలి పెట్టం

### బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ పోస్ట్



**ముంబై, మే 10 :** పహల్గాం ఘటనకు ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ పెట్టిన పోస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది. సైనికులకు సెల్యూట్ చేస్తూ దీనిపై స్పందించారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన ఇమేజ్‌ను పంచుకున్న రణ్‌వీర్.. ఎవరి పనులు వాళ్లు చేసుకునే వారిని మేం ఇబ్బందిపెట్టం. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఇబ్బందిపెట్టాలని మా జోలికి వస్తే మాత్రం వదిలిపెట్టం. మన సాయుధ దళాల ధైర్యానికి సెల్యూట్ అని రాసుకొచ్చారు. ఈ ఆపరేషన్‌లో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోన్నందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే ఆపరేషన్ సిందూర్‌పై టాలీవుడ్, బాలీవుడ్ సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. చిరంజీవి, అల్లు అర్జున్, ఎన్టీఆర్, అక్షయ్ కుమార్, రితీశ్ దేశ్‌ముఖ్, నిమ్రత్ కౌర్‌లు సైనికుల సేవలను కొనియాడారు. మీ వెంటే మేమున్నామని సోషల్ మీడియాలో పోస్ట్‌లు షేర్ చేశారు. ఇక మరోవైపు రెండు రోజులుగా జమ్మూకశ్మీర్, పంజాబ్‌లోని ప్రాంతాల్లో పాకిస్థాన్ డ్రోన్లతో దాడులు చేస్తోంది. భారత ఆర్మీ వాటిని సమర్థంగా ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో భారత్ - పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు రష్యా అండ

## రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ వెల్లడి



**మాస్కో,మే10:** ఉగ్రవాదంపై పోరాడుతున్న భారత్‌కు తమ మద్దతు ఉంటుందని రష్యా మ-రోసారి స్పష్టం చేసింది. మునుపటి ఒప్పందాల ప్రకారం ఇరు దేశాల మధ్య సహకారం కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సంప్రదింపుల ప్రక్రియలో ఉన్న మిలిటరీ ఆర్డర్లను వెంటనే అందజేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొంది. భిన్న రూపాల్లో ఉన్న ఉగ్రవాదంపై పోరాడుతున్న మనకు పూర్తి మద్దతు ఇస్తామని రష్యా హామీ ఇచ్చింది. ఇప్పటికే అమల్లో ఉన్న ఒప్పందాల ప్రకారం ఇరు దేశాల మధ్య సహకారం కొనసాగుతుందని రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ పేర్కొన్నారు. రష్యా విజయోత్సవాల్లో ఆయన భారత్ పరతినిధిగా పాల్గొన్నారు. పుతిన్‌నుకలిసి అభినందనలుతెలిపారు. మాస్కో పర్యటన ముగించుకొని భారత్‌కు బయలుదేరిన ఆయన అక్కడ మీడియాతో మాట్లాడారు. మాస్కోలో నిర్వహించిన విక్టరీ డే పరేడ్‌లో భారత్ తరపున రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ పాల్గొన్నారు. అనంతరం రష్యా రక్షణశాఖ సహాయ మంత్రి అలెగ్జాండర్ ఫోమిన్‌తో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. గతంలో రూపొందించుకున్న నిబంధనలు, వరుస సంప్రదింపుల ద్వారా సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయి. సీమాంతర ఉగ్రవాదంపై చేస్తున్న పోరాటానికి మద్దతు ప్రకటించడంపై రష్యాకు భారత్ ధన్యవాదాలు తెలిపింది.

# కాల్పుల విరమణపై అఖిలపక్షం

## ప్రత్యేక పార్లమెంట్ సమావేశం ఏర్పాటు


## అన్ని విషయాలు సమగ్రంగా చర్చించాలి

## ప్రభుత్వానికి కాంగ్రెస్ డిమాండ్



**న్యూఢిల్లీ, మే 10:** భారత్‌- పాక్ మధ్య కాల్పుల విరమణకు అంగీకారంపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. ప్రధాని మోదీ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి రాజకీయ పార్టీలన్నింటికి జరిగిన పరిణామాలను వివరించాలని కోరింది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేసింది. పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం గడిచిన 18 రోజులుగా జరిగిన పరిణామాలు, కలికట్టుగా తీసుకున్న నిర్ణయాలను చర్చించేందుకు సమావేశం నిర్వహించాలని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఇకపోతే భారత్‌- పాక్ మధ్య కాల్పుల విరమణను స్వాగతిస్తున్నట్లు జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. ఇదే ఒప్పందం రెండ్రోజుల ముందు జరిగి ఉంటే కొంత రక్తపాతాన్ని, కొన్ని జీవితాలను కాపాడిటనట్లయ్యేదని పేర్కొన్నారు. ఎట్టకేలకు ఇరు దేశాల మిలటరీ ఆపరేషన్ డైరెక్టర్ జనరల్స్ సరిహద్దుల్లో కాల్పుల విరమణకు అంగీకరించడం స్వాగతించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. దాడుల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఉపశమనం చర్యలు చేపట్టాల్సిన బాధ్యత జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం ఉందని ఒమర్ అబ్దుల్లా అన్నారు. భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతూ యుద్ధం దిశగా అడుగులు పడుతుండటంపై జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ చీఫ్ మెహబూబా ముఫ్తీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉపఖండంలో ఉద్రిక్తతలు తగ్గించేందుకు భారత్ మొదట చొరవ చూపించాలని, నాయకత్వ పాత్రను పోషించాలని అన్నారు. సాఫ్ట్ పవర్, శాంతికి కట్టుబడి ఉండటమే భారత్ నిజమైన శక్తి అని చాటిచెప్పేందుకు ఇదే తగిన తరుణమని పేర్కొన్నారు. భారత్, పాక్ మధ్య పరస్పర దాడులపై అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌కు ఫోన్ చేసి భారత్‌తో పెరిగిన ఉద్రికత్తలను తగ్గించుకోవాలని కోరిన నేపథ్యంలో మెహబూబా ముఫ్తీ తాజా వ్యాఖ్యలు చేశారు. ఇరుదేశాల మధ్య ఉగ్గిత్తల విషయంలో ఒక దశదాటి జోక్యం చేసుకోలేమని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వ్యాఖ్యానించారని, ఇప్పుడు మార్కో రూబియో సైతం పాకిస్థాన్ ఆర్మీ చీఫ్‌ను ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని కోరారని ముఫ్తీ తెలిపారు. నిలకడలేని అంతర్జాతీయ మద్దతు వైపు మొగ్గడానికి బదులు, ఉద్రిక్తతలు తొలగేందుకు భారత్ మొదటి అడుగు వేయాలని ఆమె సూచించారు.

# ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం



**హైదరాబాద్, మే 10 :** నగర శివారు ఔటర్ రింగ్ రోడ్డుపై శనివారం ఘోర ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న వాహనాన్ని ఓ కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మంటలు చెలరేగి రెండు వాహనాలు కాలిపోయాయి. కారులో ఉన్న ముగ్గురిలో ఇద్దరు సజీవ దహనం కాగా మరో వ్యక్తిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు-చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం...నగరంలోని బహుదూర్ పూర్ తాడ్బన్, హెచ్‌బి కాలనీకి చెందిన వ్యాపారవేత్త దీపేష్ రితేష్ కుమార్ అగర్వాల్ కుమారుడు దీపేష్ అగర్వాల్ (23) తన స్నేహితులను కలిసి వస్తానని చెప్పి కారులో బయలుదేరాడు. విజయనగర్ కాలనీ విటిసికి చెందిన సంచయ్ మల్వాని (22), మాసాపేట్‌కు చెందిన ప్రియాన్ష్ మిట్టల్ (23)తో కలిసి వారు శంషాబాద్ వైపు నుండి ఘట్‌కేసర్ వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో తెల్లవారుజామున అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, గండిచెరువు బ్రిడ్జి సమీపంలో ఔటర్‌పైకి రాగానే ఎలాంటి సిగ్నల్స్ లేకుండా ఆగి ఉన్న వాహనాన్ని వీరు ప్రయాణిస్తున్న కారు బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో మంటలు చెలరేగాయి. దాంతో రెండు వాహనాలు మంటలో పూర్తిగా దగ్ధమయ్యాయి. కారు ఉన్న ముగ్గురిలో దీపేష్ అగర్వాల్, సంజయ్ మల్వాని అక్కడిక్కడే సజీవ దహనం కాగామరో స్నేహితుడి ప్రియాన్ష్ మిట్టల్ తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం ఎల్‌బినగర్ కామినేనికి తరలించారు.అక్కడ పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని ధృవీకరించారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# పాక్ అరాచకాలకు మోడీ గట్టి సమాధానం

## బహీర్ బాగ్ కనకదుర్గమ్మ ఆలయంలో కిషన్ రెడ్డి పూజలు

**హైదరాబాద్, మే 10 :** పాకిస్తాన్ చేసిన అరాచకాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గట్టిగా సమాధానం చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. నరేంద్రమోదీ నాయకత్వంలో పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి గట్టిగా భారత ఆర్మీ జవాబు చెప్పిందని అన్నారు. భారత సైనికులు ధైర్యంతో, సాహసంతో వీరోచితంగా పాకిస్తాన్‌లోని 9 ప్రాంతాల్లో ఉగ్రవాదుల శిక్షణా కేంద్రాలు, ఉగ్రవాదుల ఇండ్లను మట్టు-బెట్టారని చెప్పారు. పాకిస్తాన్ దుశ్చర్యలకు వ్యతిరేకంగా భారత సైన్యం వీరోచితంగా పోరాటం చేస్తోందని అన్నారు. భారతదేశం మీద జరిగిన ఉగ్రవాదుల దాడికి గానూ పాకిస్తాన్ క్షమాపణ చెప్పాల్సింది పోయి.. మన దేశంలోని చాలా ప్రాంతాల్లో, పౌర నివాసాలపై, సైనికులకు సంబంధించిన కేంద్రాలపై దాడులు చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల నిర్మూలన లక్ష్యంగా పోరాటం చేస్తున్న భారత సైనికులకు ఆత్మస్థయిర్యం, శక్తి, విజయం కలగాలని శనివారం బషీర్‌బాగ్ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భారతదేశానికి మద్దతుగా భక్తులు నినాదలు చేశారు. జై శ్రీ రామ్.. జై రామ్ లక్ష్మణ్ జానకి.. జై బోలో హనుమాన్‌కి.. జై భవానీ.. జై శివాజీ నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. దేశ భద్రత కోసం పోరాడుతున్న యోధుల రక్షణకు అమ్మవారి ఆశీర్వాదం కలగాలని కిషన్‌రెడ్డి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పహల్గామ్‌లో అమాయకులైన 26 మంది భారత పౌరులను పాకిస్తాన్ ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా కాల్చిచంపారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చాలా సంవత్సరాలుగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేయాలని పాకిస్తాన్ కుయుక్తులు పన్నుతోందని ధ్వజమెత్తారు. మన దేశ సమగ్రత, సమైక్యతను దెబ్బతీయాలని, దేశ అభివృద్ధిని అడ్డుకోవాలని పాకిస్తాన్ చాలా ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. గతంలో భారత సైనికులు, పౌరులను కిరాతకంగా పాకిస్తాన్ ఉగ్రవాదులు హత్యచేశారని మండిపడ్డారు. హైదరాబాద్‌లో కూడా లుంబినీ పార్కు, కోఠిలోని గోకుల్ చాట్, దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయ పరిసరాల్లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడులు జరిపి చాలామందిని పొట్టనబెట్టు-కున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశ అమాయకులైన ప్రజలపై పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్పులు జరుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. మన దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు కులాలు, మతాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా అందరూ ఏకమై ముక్తకంఠంతో పాకిస్తాన్ దుశ్చర్యలను ఖండిస్తున్నారని చెప్పారు. భారత సైనికులకు అండగా నిలబడ్డారని తెలిపారు. దేశ భద్రత కోసం పోరాటం చేస్తున్న భారత సైనికులకు మద్దతుగా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రతి గ్రామం, మండలం, జిల్లాలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, సామూహిక ర్యాలీలు నిర్వహించాలని తెలుగు రాష్ట్రాల ప్రజలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. భారత సైనికులకు మరింత ఆత్మథైర్యం కల్పించేలా ప్రజలు సంఘీభావాన్ని తెలియజేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఈ యేడాది ముందుగానే రుతు పవనాలు

## 27న కేరళను తాకనున్న నైరుతి: ఐఎండి



**న్యూఢిల్లీ, మే 10 :** నైరుతి రుతుపవనాలు ఈసారి మే 27న కేరళను తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఐఎండీ శనివారం తెలిపింది. నైరుతి రుతుపవనాలు ప్రవేశించాక జులై 8 నాటికి భారత్ వ్యాప్తంగా విస్తరిస్తాంయి. సాధారణంగా ప్రతి ఏడాది జూన్ 1 లేదా ఆ తర్వాత రుతుపవనాలు కేరళలోకి ప్రవేశిస్తాయి. దీంతో వర్షాకాలం ప్రారంభమైందని భావిస్తాం. అయితే 2009లో నైరుతి రుతుపవనాలు మే 23నే ప్రవేశించాయి. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు అంచనాల కంటే చాలా ముందుగానే నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తున్నాయి. సెప్టెంబరు 17న రుతుపవనాల ఉపసంహారణ ప్రారంభమవుతుంది. ఆ తదుపరి నెల 15 నాటికి ఇది ముగుస్తుంది. ఈసారి వర్షపాతం సాధారణం కంటే అధికంగా నమోదు అవుతుందని ఐఎండీ ఏప్రిల్ నెలలోనే తెలిపింది. సాధారణం కంటే తక్కువగా వర్షపాతం కురిసే ఎల్‌నినో పరిస్థితులు లేవని చెప్పింది. భారత్‌లో 52 శాతం నికర సాగు భూమికి వానలే ఆధారం. భారత్‌లోని వ్యవసాయ ఉత్పత్తిలో దీని నుంచి 40 శాతం దిగుబడి వస్తుంది. ఇండియాలో ఆహార భద్రతతో పాటు- ఆర్థిక స్థిరత్వానికి నైరుతి రుతు పవనాలది ప్రధాన పాత్ర. 'నాలుగు నెలల రుతుపవన కాలంలో (జూన్ నుంచి సెప్టెంబర్ వరకు) భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. దీర్ఘకాలిక సగటు- 87 సెంమీలో 105 శాతం వర్షపాతం నమోదవుతుందని అంచనా వేశాం' అని అధికారులు అప్పట్లో ప్రకటించారు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణంగా భారతదేశంలో దాదాపు 87 సెంమీ వర్షం పడుతుంది. దీనిని దీర్ఘకాలిక సగటు- అంటారు. ఈ సంవత్సరం మాత్రం మొత్తం వర్షపాతం 87 సెంమీలో 105 శాతం ఉంటు-ందని అంచనా వేశారు. అంటే 91.35 సెంమీ వర్షపాతం పడుతుందని అంచనా వేసినట్లు- లెక్క. దేశ వ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన జలాశయాలను తిరిగి నింపడానికి నైరుతి రుతుపవనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.




# గోబెల్స్ ప్రచారాన్ని నమ్ముకున్న పాక్!

భాత్‌తో పోరాడే శక్తి లేకపోవడంతో ఇప్పుడు పాకిస్థాన్ అబద్ధాల ప్రచారంలో దూసుకుపోతోంది. యుద్ధంలో తామేదో విజయం సాధించి, భారత్‌పై పైచేయి సాధించామని ప్రపంచానికి తెలియచేసి మార్కులు కొట్టేయాలన్న తపనలో అబద్దాలను నమ్ముకుంది. అయితే పాక్ కుయుక్తులు తెలిసిన ప్రపంచదేశాలు వీటిని నమ్మకున్నా...ఫేక్ వార్తలను ప్రచారం చేస్తోంది. జర్మనీ నియంత వెంట ఉన్న గోబెల్స్‌ను మించి ప్రచారం చేస్తోంది. గోబెల్స్ ఉంటే ఆయన ఆశ్చర్య పోయేలా ప్రచారాలను పేలుస్తోంది. జన్మన్ నియంత హిట్లర్‌ను ముంచినట్లే ఇప్పుడు పాక్‌ను కూడా ఈ ప్రచారాలు ముంచడం ఖాయం. ఇకపోతే పాక్‌కు మద్దతుగా ఏ ఒక్కదేశం ముందుకు రావడం లేదు. అలాగే టర్కీ వచ్చినా దాని పాత్ర నామమాత్రమే. రెండురోజుల యుద్దానికే పాక్‌కు చుక్కలు కనిపిస్తున్నాయి. అనవసరంగా తోక కాల్చుకున్నట్లుగా ఇప్పుడు పాక్ పరిస్థితి ఏర్పడింది. భారత్ ప్రతిదాడులతో పాక్ కకావికలం అవుతోంది. అసలు యుద్ధం ముందున్నది. దీంతో పాక్ దిమ్మతిరిగేలా భారత్ సమాధానం ఇవ్వనుంది. ఇవన్నీ పాక్ పాలకులకు, అక్కడి సైన్యానికి తెలుసు. అయితే ప్రజలను నమ్మించాలి. నమ్మించలేక పోతే ప్రజలు తిరుగుబాటు చేస్తారు. క్రికెట్ ఓడిపోతేనే అక్కడి ప్రజలు రాళ్లతో కొడతారు. అలాంటి యుద్ధమంటే ఆషామాషీ కాదు. భారత్ బలగాలను దెబ్బ తీసామని, విమానాశ్రయాలు కూల్చామని, భారత్ యుద్ధవిమానాలను కూల్చేశామని అబద్దాలు ప్రచారం చేస్తోంది. దీనిని భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తోంది. దాయాది చేస్తున్న అసత్య ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వం తిప్పికొడు తున్నది. సామాజికమాధ్యమాల్లో ప్రసారమవుతున్న వార్తల్లో నిజానిజాలను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ ద్వారా తేటతెల్లం చేస్తున్నది. శుక్రవారం మీడియాలో పలు అంశాలు ప్రచారం కాగా, వాటిపై పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ చేసి, దేశప్రజలకు వాస్తవాలకు నివేదించింది. పాకిస్థాన్‌తోపాటు పలు మీడియా సంస్థలు కూడా పాత ఫొటోలు, వీడియోలను ప్రస్తుత యుద్ధానికి సంబంధించినవిగా చిత్రీకరిస్తూ అసత్యప్రచారానికి పూనుకుంటున్నది. దీనిపై భారత్ ముందస్తుగా స్పందిస్తూ వాస్తవాలు, పారదర్శకతతో తప్పుడు సమాచారానికి చెక్ పెడుతూనే ఉన్నది. కశ్మీర్‌లో కనీసం 3 భారతీయ జెట్‌లు కూలిపోయాయని చైనా డైలీ ప్రచారానికి పూనుకుంది. అయితే భారత్ దానిలో నిజానిజాలను బయట పెట్టింది. చైనా డైలీ ప్రచారం చేసిన చిత్రం 2019 నాటి ఒక సంఘటనకు సంబంధించిందని ఆధారాలతో బయటపెట్టింది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పేరిట ఫేస్‌బుక్‌లో దుండగులు ఒక ఫేక్ అకౌంట్‌ను సైతం సృష్టించారు. పాకిస్థాన్ రహస్యంగా సైబర్ అటాక్స్ చేస్తున్నదని, పౌరులు మెస్‌జ్‌లను క్లిక్ చేయవద్దని తెలుపుతూ ఆ అకౌంట్‌లో ఒక పోస్టును పెట్టారు. భారత్ వెంటనే దీనిపై స్పందించింది. అజిత్ దోవల్‌కు ఫేస్‌బుక్ అకౌంటే లేదని తేల్చిచెప్పింది. నకిలీ ప్రొఫైల్ అని వెల్లడించింది. ముజఫరాబాద్‌లో సుఖోయ్ 30ఎంకేఐ విమానం కూలిపోయిందని, అందులో ఒక భారతీయ పైలట్ సజీవంగా ఉన్నాడని పాకిస్థాన్ సోషల్ మీడియా హ్యాండిల్స్ ప్రచారానికి పూనుకున్నాయి. అయితే అది అవాస్తమని భారత్ తేల్చింది. భారత వైమానిక దళానికి చెందిన ఈ సుఖోయ్ 2014 అక్టోబర్14 మహారాష్ట్రలోని పూణే- అహ్మద్‌నగర్ హైవే సమీపంలోని కుల్వాడి గ్రామంలోని ఉంద్రేవస్తి వద్ద కూలిపోయింది. దానిని తాజా యుద్ధానికి సంబంధించిందంటూ పాక్ వక్రీకరించింది. దానిని పాక్ ఆర్మీ కూల్చినట్లుగా ప్రాచారం చేసుకుంది. ఆ పోస్ట్‌ను షేర్ చేయవద్దని భారత్ స్పష్టంచేసింది. జమ్ము వైమానికదళ స్థావరంలో భారీగా వరుస పేలుళ్లు జరిగాయని కూడా పాక్ ప్రచారానికి తెరతీసింది. దాన్ని కూడా భారత్ తిప్పికొట్టింది. పాక్ ప్రచారం చేస్తున్న ఫొటో ఆగస్టు 2021లో కాబూల్ విమానాశ్రయంలో జరిగిన పేలుడుకు సంబంధించినదని బహిర్గతం చేసింది. తప్పుడు సమాచారంతో మోసపోవద్దని, కంటెంట్‌ను షేర్ చేసే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని పౌరులకు సూచించింది. జలంధర్‌లో జరిగిన డ్రోన్ దాడికి సంబంధించిన వీడియోను ప్రజల్లో భయాందోళనలను సృష్టించడానికి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అయితే అది ఎప్పుడో పొలాల్లో జరిగిన అగ్నిప్రమాదానికి సంబంధించిన వీడియో అని తేల్చింది. అదేవిధంగా పాకిస్థాన్ సైన్యం ఒక భారతీయ సైనికపోస్ట్‌ను నాశనం చేసిందని, అందుకు సంబంధించినదిగా చెప్తూ ఓ వీడియో వైరల్ చేసింది. అది అసత్యమని పీఐబీ గుర్తించింది. భారత సైన్యంలో 20 రాజ్ బెటాలియన్ అనే యూనిట్ లేదని, ఆ వీడియో ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రచారం చేస్తున్నారని తెలిపింది. భారతదేశంపై పాకిస్థాన్ ప్రతీకారంగా క్షిపణి దాడి చేసిందనే సోషల్ మీడియాలో ఓ వీడియో చక్కర్లు కొడుతున్నది. అయితే అది కూడా అసత్యమని పీఐబీ నిర్ధారించింది. షేర్ చేసిన వీడియో 2020 సంవత్సరంలో లెబనాన్‌లోని బీరుట్‌లో జరిగిన పేలుడుకు సంబంధించినదని తేల్చిచెప్పింది. జమ్ముకశ్మీర్‌లోని రాజౌరిలో ఆర్మీ బ్రిగేడ్‌పై ఫిదాయిన్ దాడి జరిగిందనేది కూడా అసత్యమని పీఐబీ నిర్ధారించింది. సైనిక సిబ్బంది (సీవోఏఎస్) చీఫ్ జనరల్ వీకే నారాయణ్, నార్తర్న్ కమాండ్ ఆర్మీ అధికారికి సైనిక సంసిద్ధతకు సంబంధించి ఒక రహస్య లేఖను పంపారనేదిని అబద్ధమని, జనరల్ వీకే నారాయణ్ సీవోఏఎస్ కాదని, ఆ లేఖ పూర్తిగా నకిలీదని పీఐబీ స్పష్టంచేసింది. భారత సైన్యం అమృత్‌సర్‌లోని సొంత పౌరులపై దాడి చేయడానికి అంబాలా ఎయిర్‌బేస్‌ను ఉపయోగించుకుందని కూడా పాకిస్థాన్ సోషల్‌మీడియాలో అసత్యప్రచారం చేసింది. ఇది పూర్తిగా అవాస్తవమంటూ పీఐబీ తెలిపింది. భారతదేశంలోని విమానాశ్రయాల్లోకి ప్రయాణికులను నిషేధించారని కూడా ఒక పోస్ట్ వైరల్‌గా మారింది. ఆ నకిలీ కథనాన్ని పీఐబీ ఖండించింది. అసత్య ప్రచారాలు, వైరల్ అవుతున్న చిత్రాలు, వీడియోలకు సంబంధించిన వాస్తవాలను ఎప్పకప్పుడు రట్టు- చేస్తూ పాక్, దాని అనుకూల శక్తుల ప్రచారానికి అడ్డుకట్ట వేస్తున్నది. ఇలాటి ప్రచారాలతో సొంత ప్రజలను ఎంతకాలం నమ్మిస్తారన్నది చూడాలి. యుద్ధంలో తెగువ చూపే ధైర్యం లేక జనావాసాల్లో దాడులకు తెగబడుతున్న పాక్‌ను భారత సైన్యం తిప్పికొడుతోంది.

# జనావాసాలపై దాడులతో పాక్ కవ్వింపు

**ఢిల్లీ లక్ష్యంగా పాక్ క్షిపణి ప్రయోగం**

**హతాఫ్-2 మిస్సైల్‌ను అడ్డుకున్న భారత్**

**హర్యానాలోని సిర్సా వద్ద కూల్చివేత**

**శ్రీనగర్ ఎయిర్‌పోర్టుపైనా దాడికి యత్నం**



**న్యూఢిల్లీ, మే 10:** ఒక పక్క భారత దళాల ధాటికి విలవిలలాడుతున్నప్పటికీ.. పాకిస్థాన్ తన వక్ర బుద్ధి చూపిస్తూనే ఉంది. భారత్ పై మిస్సైళ్లతో దాడికి పాల్పడుతూ రెచ్చగొడుతోంది. జనావాసాలు లక్ష్యంగా దాడులకు పాల్పడుతూ రెచ్చొట్టే చర్యలకు దిగుతోంది. ఢిల్లీ, శ్రీనగర్‌తో పాటు, సరిహద్దు వెంబగి గ్రామాలపై దాడులకు తెగబడుతోంది. ఢిల్లీపై దాడి చేయడమే లక్ష్యంగా చేసిన దాడిని భారత్ సైన్యం ధీటుగా తిప్పికొట్టింది. పాకిస్థాన్ డ్రోన్లను మన సైన్యం ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్నా.. మళ్ళీ క్షిపణులు ప్రయోగిస్తోంది. తాజాగా ఢిల్లీని టార్గెట్ చేసుకున్న పాక్.. శనివారం ఫతా 2 క్షిపణి ప్రయోగించింది. అయితే.. ఫతా 2 క్షిపణిని భారతదళాలు కూల్చేసాయి. హర్యానాలోని సిర్సా సమీపంలో భారత వైమానిక రక్షణ దళాలు ఆ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసినట్లు సమాచారం. ఫతా 2 క్షిపణి ఉపరితలం నుండి ఉపరితలానికి 400 కిలోమీటర్ల రేంజ్ తో ఉంటుందని తెలుస్తుంది. శనివారం తెల్లవారుజామున, రావల్పిండి లోని నూర్ ఖాన్, పంజాబ్‌లోని చక్వాల్‌లోని మురిద్, షోర్కోట్‌లోని రఫీకితో సహా నాలుగు పాకిస్తాన్ వైమానిక స్థావరాలపై భారత దళాలు దాడి చేసినట్లు సమాచారం. పాకిస్తాన్ వైమానిక స్థావరాలపై దాడి జరిగినట్లు ఆ దేశ డైరెక్టర్ జనరల్ ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి వెల్లడించారు. ఎల్ఓసీ వెంబడి 26 డ్రోన్లు కనిపించాయని.. వీటిలో అనుమానిత సాయుధ డ్రోన్లు ఉన్నాయి. బారాముల్లా, శ్రీనగర్, అవంతిపోరా, నగ్రోటా, జమ్మూ, ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, ఫాజిల్కా, లాల్‌గఢ్ జట్టా, జైసల్మేర్, బార్మర్, భుజ్, కుర్బెట్ మరియు లఖీ నాలా ఉన్నాయి. విచారకరంగా, ఫిరోజ్‌పూర్‌లోని పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్ దాడికి పాల్పడ్డట్టు ప్రభుత్వం తెలిపింది. భారత్‌పై క్షిపణులు, డ్రోన్లతో దాడులకు తెగబడుతున్న పాకిస్థాన్ తాజాగా శ్రీనగర్‌లో మరోసారి భారీ పేలుళ్లు సంభవించినట్లు ఆర్మీ అధికారులు పేర్కొన్నారు. శ్రీనగర్ విమానాశ్రయం సమీపంలో ఉదయం 11.45 గంటల ప్రాంతంలో రెండు భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించాయని తెలిపారు. ఈ పేలుళ్ల కారణంగా ప్రజలు భయాందోళనకు గురయ్యారని.. విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని అన్నారు. పేలుళ్ల శబ్దం వినిపించిన వెంటనే పలు ప్రాంతాల్లో సైరన్లు మోగించి.. ప్రజలను అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. అవంతిపురం సమీపంలో ఐదుసార్లు భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు అధికారులు పేర్కొన్నారు. శ్రీనగర్‌లోని దాల్ సరస్సులో క్షిపణి లాంటి వస్తువు పడినట్లు- గుర్తించామన్నారు. శనివారం తెల్లవారుజామున శ్రీనగర్ విమానాశ్రయంపై.. ఎయిర్ బేస్‌పై డ్రోన్లతో దాడి చేయగా.. సైన్యం వాటిని తిప్పికొట్టింది. సరిహద్దు ప్రాంతాల్లో పాక్ వరుస దాడులకు పాల్పడుతుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో, బాల్కనీల్లో ఉండకుండా ఇళ్లల్లోనే ఉండాలని హెచ్చరించారు. పంజాబ్‌లోని బఠిండాలో అధికారులు రెడ్ అలర్ట్ విధించారు. శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో పేలుళ్లు సంభవిస్తుండడంతో దానితో సహా ఉత్తర, పశ్చిమ భారత్‌లోని 32 విమానాశ్రయాలను ఈనెల 15 వరకు మూసివేస్తూ కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. భారత్ సరిహద్దుల్లో పాక్ దాడులు కొనసాగుతూనే ఉన్నాయని భారత సైన్యం వెల్లడించింది. అమృత్ సర్ ఖాసా కంటోన్మెంట్‌పైకి పాక్ డ్రోన్‌లు ప్రయోగించిందని, పాక్ డ్రోన్లను వచ్చినవి వచ్చినట్లు సమర్థంగా కూల్చివేశామని స్పష్టం చేసింది. సాధారణ పౌరులపై దాడులు ఆమోదనీయం కాదని పేర్కొంది. ఎలాంటి దాడులనైనా భారత సైన్యం దీటుగా ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉందని బదులిచ్చింది.

# కాల్పుల విరమణకు అంగీకారం

**శాంతికి ఎప్పడూ పాక్ కట్టుబడి ఉంటుంది**


**అమెరికాను కాళ్లావేళ్లా పడ్డ పాక్ ప్రభుత్వం**

**చివరకు శాంతి వచనాలు ప్రకటించిన పాక్ మంత్రి దార్**

**ఇస్లామాబాద్, మే 10:** కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించినట్టు పాక్ ప్రకటించింది. తక్షణం కాల్పులను విరమించేందుకు భారత్ కూడా అంగీకరించిందని పాక్ విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దార్ పేర్కొన్నారు. పాక్, భారత్ తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ ప్రాంతంలో శాంతి స్థాపన, భద్రతకు పాక్ ఎప్పుడూ కృషి చేస్తూనే ఉంది. తన సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత విషయంలో రాజీ పడకుండా శాంతిస్థాపనకు ప్రయత్నిస్తుందని ఎక్స్ వేదికగా విదేశాంగ మంత్రి ఓ పోస్టు పెట్టారు. శనివారం వరకూ భారత్, పాక్ మధ్య తీవ్రస్థాయి ఉద్రికత్తలు నెలకొన్న విషయం తెలిసిందే. మూడు రోజుల నుంచీ పాక్ మిసైళ్లను ధ్వంసం చేస్తున్న భారత్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఇకపై జరిగే ప్రతి ఉగ్రవాద చర్యను యుద్ధ చర్యగా భావిస్తామని భారత వర్గాలు పేర్కొనడం ఒక్కసారిగా పరిస్థితిని మార్చేసింది. భారత్ భారీ ఆపరేషన్‌కు సిద్ధమవుతోందన్న సంకేతాలు వెలువడ్డాయి. అయితే, యుద్ధం తప్పదని అనుకుంటున్న తరుణంలో భారత్, పాక్ యుద్ధ ప్రకటనకు అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు పేర్కొనడం ఆ వెంటనే పాక్ స్పందించడం ఆసక్తికరంగా మారింది. భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య సంబంధాలు క్రమంగా యుద్ధం దిశగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఇరు ప్రాంతాల్లో దాడులు కొనసాగుతుండగా, సరిహద్దు ప్రాంతాల్లో మాత్రం గందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో యుద్ధ వాతావరణం పెరుగుతోంది. ఇదే సయమంలో పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి ఇషాక్ దార్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోతో మాట్లాడుతూ, భారతదేశం తన దాడుల చర్యను ఆపితే, పాకిస్తాన్ కూడా అదే చేస్తుందన్నారు. ఈ ప్రకటన, పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చకుండా సంయమనం పాటించాలనే సంకేతాన్ని ఇస్తుందని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే శనివారం ఉదయం భారత్ పాకిస్తాన్‌లోని మూడు కీలక వైమానిక స్థావరాలపై దాడులు చేసింది. ఈ స్థావరాలు షోర్కోట్‌లోని రఫీకీ ఎయిర్‌బేస్, చక్వాల్‌లోని మురిద్ ఎయిర్‌బేస్, రావల్పిండిలోని నూర్ ఖాన్ (చక్లాలా) ఎయిర్‌బేస్‌లు ఉన్నాయి. భారత్ గగనతల-ఉపరితల క్షిపణులతో ఈ దాడులు చేసింది. దీంతో పెద్ద ఎత్తున నష్టం ఏర్పడింది. అయినప్పటికీ పాకిస్తాన్ మాత్రం తమ వైమానిక దళ ఆస్తులు సురక్షితంగా ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తోంది. ఎంత నష్టం జరిగినా కూడా పాకిస్తాన్ మాత్రం అదే పాట పాడుతోంది. మరోవైపు పాకిస్తాన్ తీరును చూసి టర్కీ సహా ఏ దేశాలు కూడా సపోర్ట్ చేయడం లేదు. చైనా పరోక్షంగా సపోర్ట్ చేస్తున్నా కూడా ప్రస్తుతం మాత్రం పాకిస్తాన్ ఏకాకిగా మారిపోయింది. ఉద్రిక్త పరిస్థితులు పెరుగుతున్న నేపథ్యంలో తమ దేశాన్ని కాపాడాలని పాకిస్తాన్.. అగ్రరాజ్యమైన అమెరికాను వేడుకుంది. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోతో పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి ఇషాక్ దార్ ఫోన్ ద్వారా మాట్లాడారు. ఇండియాతో శాంతి ఒప్పందం కుదుర్చాలని వేడుకున్నారు. ట్రంప్ కూడా జోక్యం చేసుకోవాలని కోరారు. కానీ బేరసారాల కోసం వెళ్లిన పాకిస్తాన్‌కు ఇక్కడ కూడా ఎదురుదెబ్బ తగిలింది. ఈ విషయంలో మాత్రం పాకిస్తాన్ వెనక్కి తగ్గాలని మార్కో రూబియో సూచించారు. ఈ క్రమంలో భారతదేశం తన దాడుల చర్యను ఆపేస్తే, మేము కూడా ఆపేస్తామని పాక్ ఉపప్రధాని అన్నారు.

# పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ రుణం మంజూరు

**తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్**



**గౌహతి, మే 10:** పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇవ్వడాన్నికాంగ్రెస్ తప్పు పట్టింది. భారత్ అభ్యంతరం చెబుతున్నా పట్టించుకోకుండా రుణం ఇవ్వడం సరికాదని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగొయ్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో గట్టిగా బదులు తీర్చుకుంది. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఇలాంటి తరుణంలో పాకిస్థాన్‌కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ అంతర్జాతీయ ద్రవ్య నిధి ఐఎంఎఫ్ నుంచి 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ. 8,540 కోట్లు) మంజూరయ్యాయి. ఎక్స్టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ కింద ఈ మొత్తాన్ని ఇవ్వడానికి ఐఎంఎఫ్ ఆమోదం తెలిపింది. దీనిపై కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగొయ్ స్పందించారు. పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇవ్వడం షాక్‌కు గురి చేసిందన్నారు. 'పహల్గాం దాడి తర్వాత ఈూఉ 1 బిలియన్ డాలర్ల రుణం ఆమోదించడం షాకింగ్‌గా అనిపించడంతో పాటు నిరాశకు గురిచేసింది. ఈ రుణం పాకిస్థాన్‌లో శాశ్వత సైనిక పాలనకు దారితీసేందుకే దోహదం చేస్తుంది' అని గౌరవ్ గొగొయ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కూడా ఈ విషయంపై స్పందించారు. పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ రుణానికి వ్యతిరేకంగా భారత్ ఓటు- వేయాలని ఏప్రిల్ 29న కాంగ్రెస్ డిమాండ్ చేసిందన్నారు. కానీ, భారత్ ఓటింగ్‌కు దూరంగా ఉందన్నారు. మోదీ ప్రభుత్వం వెనక్కి తగ్గిందని, ఓటింగ్‌లో పాల్గొని వ్యతిరేకంగా ఓటు- వేస్తే బలమైన సందేశం వెళ్లేదన్నారు. ఈ నేపథ్యంలో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ నాయకులు జైరాం రమేశ్, పవన్ ఖేరాలకు కౌంటర్ ఇచ్చారు. వీరు పాకిస్థాన్‌కు అంతర్జాతీయ ద్రవ్య నిధి బెయిలౌట్‌పై ప్రచారంలో మునిగి తేలుతున్నారని ఆరోపించారు. తప్పుడు సమాచారంతో దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.

# కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి

**సోషల్ మీడియాలో డోనాల్డ ట్రంప్ పోస్ట్**

**వాషింగ్టన్, మే 10 :** భారత్- పాకిస్థాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు తన ట్రూత్‌సోషల్‌లో శనివారం సాయంత్రం ఓ పోస్ట్ పెట్టారు. అమెరికా మధ్యవర్తిత్వంలో రాత్రంతా సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టేందుకు భారత్, పాక్ అంగీరించాయి. సరైన సమయంలో ఇరు దేశాలు విజ్ఞతతో, తెలివిగా వ్యవహరించాయి. అందుకు ధన్యవాదాలని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ విషయాన్ని భారత్, పాక్ వేర్వేరు ప్రకటనల్లో ధ్రువీకరించాయి. ట్రంప్ పోస్ట్ చేసిన కాసేపటికే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో సైతం ఇదే తరహా ప్రకటన చేశారు. భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. భారత్, పాక్ ప్రధానులు నరేంద్రమోదీ, షెహబాజ్ షరీఫ్, భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్, పాక్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అసిమ్ మునీర్, ఇరు దేశాల జాతీయ భద్రతా సలహాదారులు అజిత్ డోభాల్, అసిమ్ మాలిక్‌లతో మాట్లాడినట్లు- చెప్పారు. తాను, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇందుకు సంబంధించిన చర్చల్లో పాల్గొన్నామని పేర్కొన్నారు.

# సరిహద్దు ఉద్రిక్తతలతో విద్యార్థుల ఆందోళన

**కేంద్రమంత్రి బండి చొరవతో స్వస్థలాలకు పయనం**



**శ్రీనగర్, మే 10 :** భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో శ్రీనగర్‌లోని షేర్-ఇ-కశ్మీరీ వ్యవసాయ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. ఇందులో 300 మందికిపైగా విద్యార్థులు ఉండగా.. వీరిలో పలువురు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఉన్నారు. సరిహద్దుల్లో బాంబుల మోతతో ఆందోళన చెందుతున్నట్లు విద్యార్థులు చెబుతున్నారు. తమను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరుతున్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఏపీ, తెలంగాణ విద్యార్థులు లేఖ రాశారు. దీంతో కేంద్ర మంత్రి తక్షణమే స్పందించారు. జిల్లా కలెక్టర్, వర్శిటీ డీన్‌తో మాట్లాడారు. సురక్షిత ప్రాంతానికి తరలించాలని కోరారు. దీంతో ఏపీ, తెలంగాణ, తమిళనాడుకు చెందిన మొత్తం 23 మంది విద్యార్థులను బస్సుల్లో శ్రీనగర్ నుంచి దిల్లీకి పంపించారు. అక్కడి నుంచి స్వస్థలాలకు చేరుకోనున్నారు.

# 23న కొత్త కెప్టెన్‌ను ప్రకటించనున్న బీసీసీఐ



## కెప్టెన్ రేసులో ముందంజలో గిల్?

ఐపీఎల్ 2025 సమయంలో రోహిత్ శర్మ టెస్ట్ ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. హిట్ మ్యాన్ సోషల్ మీడియాలో ఒక పోస్టును పంచుకోవడం ద్వారా తన రిటైర్మెంట్ ప్రకటించాడు. రోహిత్ శర్మ తర్వాత భారత టెస్ట్ జట్టుకు ఎవరు కెప్టెన్ అవుతారనేది ఇప్పుడు ఉన్న అతిపెద్ద ప్రశ్న. అయితే భారత టెస్ట్ జట్టుకు కొత్త కెప్టెన్‌ను ఎప్పుడు ప్రకటిస్తారు. దీనిపై తాజాగా కీలక అప్‌డేట్ వచ్చింది. రోహిత్ శర్మ అకస్మాత్తుగా టెస్ట్ క్రికెట్‌కు తన రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ పరిస్థితిలో ఇప్పుడు బీసీసీఐ కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేసుకోవాలి. క్రిక్ బజ్ నివేదిక ప్రకారం.. మే 23న కొత్త కెప్టెన్‌ను ప్రకటించనున్నట్లు తెలిసింది. కొత్త కెప్టెన్‌ను ప్రకటించడానికి బీసీసీఐ మీడియా సమావేశాన్ని కూడా ప్లాన్ చేసింది. ఐపీఎల్ 2025 తర్వాత భారత జట్టు ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. అక్కడ 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడతారు. ఈ పర్యటనలో భారత జట్టుకు కొత్త టెస్ట్ కెప్టెన్ రాబోతున్నాడు. ఇంగ్లాండ్ పర్యటనకు జట్టును ఎంపిక చేసే ముందు కొత్త భారత టెస్ట్ కెప్టెన్‌ను ప్రకటిస్తారు. రోహిత్ శర్మ తర్వాత శుభ్‌మన్ గిల్ భారత టెస్ట్ జట్టుకు నాయకత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. గిల్ ఈ రేసులో ముందంజలో ఉన్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా గురించి మాట్లాడుకుంటే.. బుమ్రా చాలా ముఖ్యమైన సిరీస్‌లు, టోర్నమెంట్లకు ముందు గాయం కారణంగా దూరమయ్యాడు. బుమ్రాకు తరచుగా గాయాల సమస్యలు ఉంటాయి. ఈ విషయంలో బుమ్రా కెప్టెన్సీ రేసులో చాలా వెనుకబడి ఉన్నాడు. కెప్టెన్ అయ్యే రేసులో గిల్ పేరు ముందంజలో ఉంది. శుభ్‌మన్ గిల్ భారత్ తరఫున టెస్ట్, వన్డే మ్యాచ్‌లు నిరంతరం ఆడుతున్నాడు. మీడియా నివేదికల ప్రకారం.. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ కావాలని ఆలోచిస్తున్నాడు. దీని గురించి విరాట్ కోహ్లీ బీసీసీఐతో కూడా మాట్లాడాడు. కానీ బీసీసీఐ, జట్టు యాజమాన్యం కొంత సమయం తీసుకుని జాగ్రత్తగా ఆలోచించమని కోహ్లీకి సూచించినట్లు తెలుస్తోంది. విరాట్ కోహ్లీ జట్టుకు చాలా ముఖ్యమైన ఆటగాడు కావడంతో ఇంగ్లాండ్ పర్యటనకు జట్టుతో వెళ్లాలని జట్టు యాజమాన్యం కోరుకుంటోంది. విరాట్ కోహ్లీ ఇంతకు ముందు ఇంగ్లాండ్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లలో చాలా పరుగులు చేశాడు.

# త్వరలోనే ఐపీఎల్ రీ స్టార్ట్


**మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ**

భారత్‌లో నెలకొన్న టెన్షన్ వాతావరణం కారణంగా 2025 ఐపీఎల్? టోర్నమెంట్‌ను బీసీసీఐ వారం రోజులు వాయిదా వేసింది. ఈ సీజన్‌లో ఇంకో 16 మ్యాచ్‌లు (లీగ్ ం ప్లే ఆఫ్స్, ఫైనల్) మిగిలి ఉన్నాయి. అయితే ఈ టోర్నీ మళ్లీ ఎప్పుడు పునః ప్రారంభం అవుతుందోనని ఇప్పటికైతే క్లారిటీ లేదు. అయితే దీనిపై మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ స్పందించాడు. త్వరలోనే ఐపీఎల్ రీ స్టార్ట్ అవుతుందని చెప్పాడు. భారత్ దాడిని మరికొంత కాలం తట్టుకునే శక్తి పాకిస్థాన్‌కు లేదని గంగూలీ అన్నాడు. బీసీసీఐ తప్పకుండా ఈ ఐపీఎల్ టోర్నీని పూర్తి చేస్తుందని పేర్కొన్నాడు. 'భారత్?లో ప్రస్తుతం యుద్ధ వాతావరణం నెలకొంది. అందువల్లే బీసీసీఐ ఐపీఎల్‌ను వాయిదా వేసింది. భారత క్రికెటర్లే కాకుండా టోర్నీలో ఫారిన్ ప్లేయర్లు చాలా మంది ఆడుతున్నారు. వారి భద్రత విషయంలో అస్సలు రాజీ పడకూడదు' అని గంగూలీ వ్యాఖ్యానించాడు'ఐపీఎల్ 2025 సీజన్ త్వరలోనే రీ స్టార్ట్ అవుతుంది. టోర్నీ ప్రస్తుతం కీలక దశలో ఉంది. ధర్మశాల, దిల్లీ, చండీగఢ్, జైపూర్ స్టేడియాల్లో ఇంకొన్ని మ్యాచులు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో బీసీసీఐ తీసుకున్న నిర్ణయం సరైనదే. పంజాబ్- దిల్లీ మ్యాచ్? సమయంలో ఏం జరిగిందో చూశాం. అయితే ప్రస్తుత ఒత్తిడిని ఇంకొంత కాలం తట్టుకునే సీన్ పాక్?కు లేదు. త్వరలోనే పరిస్థితులు అదుపులోకి వస్తాయి. బీసీసీఐ తప్పకుండా ఐపీఎల్‌ను పూర్తి చేస్తుంది' అని గంగూలీ తెలిపాడు. అయితే, తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ సీజన్ మే 25దాకా జరగాల్సి ఉంది. కానీ, ప్రస్తుత పరిస్థితుల వల్ల టోర్నీ వాయిదా పడింది. ఇప్పటి వరకు జరిగిన మ్యాచ్‌ల ప్రకారం, ప్రస్తుతం పాయింట్స్ టేబుల్‌లో గుజరాత్ జెయింట్స్ (16), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (16), పంజాబ్ కింగ్స్ (15), ముంబయి ఇండియన్స్ (14) జట్లు వరుసగా తొలి నాలుగు స్థానాల్లో ఉన్నాయి.



# ప్రేయసితో గబ్బర్ చక్కర్లు





శిఖర్ ధావన్, అతని ప్రేయసి సోఫీ షైన్ మరోసారి అభిమానుల దృష్టిని ఆకర్షించారు. వీరిద్దరూ ఇటీవల ఎక్కడో కనిపించినట్లు, ఈ జంట తమ సంబంధం గురించి గోప్యంగా సంకేతాలు ఇచ్చినప్పటికీ, ఇప్పుడు వారు ఒకరికొకరు సహజంగా, ప్రేమలో ఉన్నట్లు కనిపించారు. ఈసారి, వారు తమ ప్రేమను దాచుకోవాలని కోరుకోకుండా, పూర్తిగా ఎంజాయ్ చేస్తూ కలిసి కనిపించారు. శిఖర్ ధావన్ తన ప్రేయసితో విమానాశ్రయం ప్రదేశంలో బయటకు నడుస్తూ కనిపించాడు. గబ్బర్ ఎర్రటి బాలెన్సియాగా టీ షర్ట్, నల్ల జాగర్లు, ఎర్రటి స్నీకర్లతో చాలా స్టైలిష్ గా కనిపించాడు. తన సిగ్నేచర్ సన్నీలను ధరించి, ధావన్ తన ప్రత్యేకమైన స్టైల్ చూపిస్తూ, ఏదైనా అతను ధరించిన దుస్తులలో ప్రశంసలు పొందేవాడిగా కనిపించాడు. అదే సమయంలో, సోఫీ షైన్ కూడా తన స్టైలిష్ లుక్‌లో కనిపించింది. పౌడర్-బ్లూ షర్ట్, రిలాక్స్-ఫిట్ జీన్స్, డార్క్ షేడ్స్‌తో ఆమె సున్నితమైన శైలిలో కూల్‌గా కనిపించింది. గత ఏడాది, శిఖర్ ధావన్ తన భార్య ఆయేషా ముఖర్జీతో విడిపోయిన తర్వాత, చాలా నిశ్శబ్దంగా ఉండే ప్రయత్నం చేశారు. అయితే, సోఫీ షైన్ ఈ జంట ప్రేమకథను బయటపెట్టాలని నిర్ణయించుకుంది. గత వారం, సోఫీ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో "నా" అంటూ ఒక మధురమైన పోస్ట్ పంచుకుంది. ఈ పోస్ట్ అభిమానులందరినీ ఆశ్చర్యపరిచింది, ఎందుకంటే ఈ విధంగా ఆమె ఈ ప్రేమను అధికారికంగా ప్రకటించింది. ఇంతవరకు, శిఖర్-సోఫీ ఈ ప్రేమకథను జూన్ 2023లో ప్రారంభించారు. మొదట, ధావన్ సోఫీ షైన్ పోస్ట్‌లలో ఒకదాన్ని లైక్ చేయడంతో ఈ కథ మొదలైంది. మొదటి చూపులో అది ఒక సాధారణ స్నేహం వంటిదిగా కనిపించగా, తరువాత అది ఒక ప్రేమకథగా మారింది. ఈ జంట దుబాయ్‌లో కలిసినట్లు చెబుతున్నారు, అక్కడ వారు స్నేహితులుగా మొదలయ్యారు, అయితే తరువాత వారి మధ్య ఉన్న అనుబంధం మరింత బలపడింది. ఈ జంట ప్రస్తుతం ఒక సంవత్సరం పాటు కలిసి ఉంటున్నట్లు సమాచారం. అందువల్ల, వారు తరచూ కలిసి కనిపించడం, తమ ప్రేమను వ్యక్తం చేయడం కొనసాగిస్తుంటారు.



# మీతో నిలబడతాం

**భారత మహిళా క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన**

**ఢిల్లీ:** ఇండియా-పాకిస్తాన్ మధ్య సరిహద్దులో ఉద్రిక్తతలు నెలకొన్న ఈ క్లిష్ట సమయంలో, భారత మహిళా క్రికెట్ జట్టు వైస్-కెప్టెన్ స్మృతి మంధాన భారత సాయుధ దళాల పట్ల తన గౌరవాన్ని, కృతజ్ఞతను హృదయపూర్వకంగా వ్యక్తపరిచారు. ప్రస్తుతం శ్రీలంకలో దక్షిణాఫ్రికా, ఆతిథ్య జట్టు శ్రీలంకతో జరుగుతున్న మహిళల వన్డే ట్రై-సిరీస్‌లో పాల్గొంటున్న ఆమె, భారత భద్రతా దళాల ధైర్యం, నిబద్ధత, త్యాగాన్ని కొనియాడుతూ, "మేము మీతో నిలబడతాము" అనే సందేశంతో ఓ ప్రత్యేకమైన పోస్ట్‌ను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశారు. ఆమె 28 ఏళ్ల వయసులో ఉన్నప్పటికీ, దేశం కోసం జీవితాలను అంకితం చేసే సైనికుల పట్ల ఆమె చూపించిన గౌరవం అందరినీ ఆకట్టుకుంటోంది. ఇటీవల భారత రక్షణ వ్యవస్థ, పాకిస్తాన్ వైమానిక దళాలు పౌర ప్రాంతాలపై దాడి చేయడానికి చేసిన ప్రయత్నాలను విజయవంతంగా అడ్డుకుంది. ఈ క్రమంలో సైన్యం చూపించిన చాకచక్యానికి దేశమంతా హర్షం వ్యక్తం చేస్తుండగా, క్రికెట్ లో కీలక పాత్ర పోషిస్తున్న స్మృతి మంధాన కూడా తమ దేశ సైనికుల పట్ల తన మద్దతును, అభిమానం చూపిస్తూ గొప్ప ఉదాహరణగా నిలిచారు. ఆమె పోస్ట్‌లో "మన భారత సాయుధ దళాల ధైర్యం, నిబద్ధత, త్యాగానికి సెల్యూట్" అంటూ ఉద్వేగభరితంగా పేర్కొన్నారు. క్రీడారంగంలో కూడా మంధాన మంచి ఫార్మ్‌లోనే ఉన్నారు. ప్రస్తుతం జరుగుతున్న మహిళల వన్డే ట్రై-సిరీస్‌లో ఆమె నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 148 పరుగులు చేసి 37 సగటుతో నిలిచారు. ఇటీవలి దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో మంధాన 51 పరుగులు చేసి భారత్‌కు విజయాన్ని అందించిన కీలక ఆటగాడిగా నిలిచారు. ఈ విజయంతో భారత జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలోకి చేరడంలో ఆమె పాత్ర ప్రముఖంగా నిలిచింది. మే 11, ఆదివారం నాడు ఈ ట్రై-సిరీస్ ఫైనల్ మ్యాచ్ జరుగనుంది. ఫైనల్‌లో భారత్, శ్రీలంక జట్ల మధ్య తలపడి పోటీ నిర్వహించనుంది. కొలంబోలోని ప్రసిద్ధమైన ఆర్. ప్రేమదాస స్టేడియంలో ఈ మ్యాచ్ ఉదయం 10:00 గంటలకు ప్రారంభమవుతుంది. మంధాన ప్రస్తుత ఫార్మ్ దృష్ట్యా, ఫైనల్‌లో ఆమె నుండి మంచి ప్రదర్శనను ఆశిస్తూ అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ విధంగా, దేశ భద్రత కోసం విశ్వాసంతో నిలిచిన భారత సైన్యాన్ని కీర్తిస్తూ, అదే సమయంలో భారత జట్టుకు విజయాలు అందిస్తూ మంధాన ఆటతో, ఆత్మీయతతో దేశభక్తిని చాటారు. ఆమె మాటలు, ప్రవర్తన స్ఫూర్తిదాయకంగా ఉండి, దేశం మొత్తానికి గర్వకారణంగా నిలుస్తున్నాయి.

# టీమిండియా టెస్ట్ కెప్టెన్సీకి బుమ్రా సరైనోడు

**మాజీ క్రికెటర్ మదన్ లాల్**




టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలను స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు ఇవ్వాలని మాజీ క్రికెటర్ మదన్ లాల్ అభిప్రాయపడ్డారు. సుదీర్ఘ ఫార్మాట్‌లో భారత జట్టును నడిపించే సత్తా అతనికే ఉందని, రోహిత్ శర్మ స్థానాన్ని అతను మాత్రమే భర్తీ చేయగలడని చెప్పాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతానని హిట్ మ్యాన్ తెలిపాడు. ఇంగ్లండ్ పర్యటనకు ముందు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో సెలెక్టర్ల సూచనల మేరకే అతను వీడ్కోలు పలికి ఉంటాడనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రోహిత్ శర్మ రిటైర్మెంట్‌ను స్వాగతించిన మదన్‌లాల్.. తదుపరి కెప్టెన్‌గా బుమ్రానే నియమించాలని సూచించారు. వైస్ కెప్టెన్‌గా కుర్రాళ్లకు అవకాశాలు ఇవ్వాలని చెప్పారు. 'టీమిండియా తదుపరి టెస్ట్ కెప్టెన్‌గా జస్ప్రీత్ బుమ్రాకు అవకాశం ఇవ్వాలి. అతనే సరైనోడు. ఫిట్‌నెస్ అనేది భిన్నమైన అంశం. బుమ్రా ఫిట్‌గా ఉండి అందుబాటులో ఉంటే మాత్రం టెస్ట్ కెప్టెన్సీకి అతనే సరైనోడు. వైస్ కెప్టెన్‌గా యువ ఆటగాళ్లను నియమించవచ్చు.'అని మదన్ లాల్ చెప్పుకొచ్చారు. రోహిత్ శర్మ రిటైర్మెంట్ నిర్ణయాన్ని మదన్ లాల్ సమర్థించారు. పెద్ద ఆటగాళ్లు జట్టులోకి వచ్చినప్పుడు, వారికి మొదటి ప్రాధాన్యత లభిస్తుందని, అయితే ఫామ్ ఎప్పుడైనా మారవచ్చని ఆయన అన్నారు. రోహిత్ తన నిర్ణయం గురించి బాగా ఆలోచించే ఈ నిర్ణయం తీసుకొని ఉంటాడని అభిప్రాయపడ్డారు. జస్‌ప్రీత్ బుమ్రా ఇప్పటి వరకు మూడు టెస్టుల్లో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. అందులో భారత్ ఒకటి గెలిచి మరో రెండింటిలో ఓడింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా సారథ్యంలోనే టీమిండియా శుభారంభం చేసింది. అయితే ఈ సిరీస్‌లో ఎక్స్‌ట్రా ఎఫర్ట్ పెట్టి బౌలింగ్ చేయడం వల్ల ఆఖరి మ్యాచ్‌లో బుమ్రా వెన్ను గాయానికి గురయ్యాడు. ఈ గాయంతో సుదీర్ఘ కాలం జట్టుకు దూరంగా ఉన్నాడు.

ఈ గాయాల బెడదతోనే బుమ్రాను లీడర్‌షిప్ గ్రూప్ నుంచి తప్పించాలని సెలెక్టర్లు భావిస్తున్నట్లు తెలుస్తోంది. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో బుమ్రా ఐదు మ్యాచ్‌లకు ఐదు ఆడలేని పరిస్థితి నెలకొంది. జూన్ 20 నుంచి టీమిండియా.. ఇంగ్లండ్ పర్యటన మొదలవ్వనుంది.



# చిక్కుల్లో అంబటి రాయుడు



భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో గురువారం ఐపీఎల్ మ్యాచ్‌ను నిలిపివేశారు. ఇప్పుడు ఏకంగా ఐపీఎల్ 2025నే వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. 'ఆపరేషన్ సింధూర్' తర్వాత రెండు దేశాల సైన్యా మధ్య వార్ నడుస్తోంది. పాకిస్తాన్ ప్రతి దుష్ట ప్రయత్నానికి భారత సైన్యం తగిన విధంగా సమాధానం ఇస్తోంది. టీమ్ ఇండియా క్రికెటర్లు కూడా నిరంతరం దేశ సైన్యానికి ధైర్యం చెబుతున్నారు. ఇదే సమయంలో మాజీ భారత క్రికెటర్ అంబాటి రాయుడు చేసిన ఒక పోస్ట్ దుమారం రేపింది. అంబాటి రాయుడు '%శ%' లో గురువారం మే 8న ఒక పోస్ట్ చేశాడు. పాకిస్తాన్ భారతదేశంపై డ్రోన్, క్షిపణుల దాడి చేసిన సమయంలో ఈ పోస్ట్ చేశాడు. భారత సైన్యాల వాయు రక్షణ వ్యవస్థ ఈ దాడులను తప్పికొట్టాయి. పాకిస్థాన్ దుష్ట పన్నాగాలపై భారతదేశం ఘాటుగా స్పందిస్తున్న వేళ రాయుడు, "కన్నుకు కన్ను అంటే ప్రపంచమంతా అంధకారమవుతుంది." అని ట్వీట్ చేశాడు. ఆయన పోస్టుపై నెటిజన్లు ఫైర్ అయ్యారు. ఒక నెటిజన్ వెంటనే ట్వీట్‌ను తొలగించమని కోరాడు. మరొకరు, మనం అలా అనుకుంటున్నంత వరకు మన రెండు కళ్ళు పోతాయని అన్నారు. వివాదం పెరుగుతున్న విషయాన్ని గమనించిన రాయుడు మరో పోస్ట్ చేసి నష్ట నివారణకు ప్రయత్నించాడు. ఆయన రాశారు-''జమ్మూ కాశ్మీర్, పంజాబ్, భారత సరిహద్దులోని ఇతర ప్రాంతాలలో అందరి భద్రత, శాంతి కోసం ప్రార్థన చేస్తున్నాను. దీనితో ప్రభావితమైన ప్రతి ఒక్కరికి బలాన్ని, భద్రతను , త్వరితగతిన కోలుకునే శక్తి ఇవ్వాలని ఆశిస్తున్నాను. జై హింద్." అని పోస్టు చేశాడు. ఏప్రిల్ 22న పహల్గాంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు 26 నిర్దోషులను చంపారు. దీనికి ప్రతిగానే భారతదేశం, పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద కేంద్రాలపై దాడి చేసింది. మొత్తం 9 ఎయిర్ స్ట్రైక్‌లు చేసింది. ఈ ఎయిర్ స్ట్రైక్‌లో పాకిస్తాన్‌లోని ఉగ్రవాద కేంద్రాలను నాశనం అయ్యాయి. అప్పటి నుంచి పాకిస్తాన్ ఆగ్రహంతో ఊగిపోతోంది. ఏదోలా భారత్‌ను దెబ్బతీయాలని విఫలయత్నం చేస్తోంది. పాకిస్థాన్ చేస్తున్న అన్ని దుస్సాహసాలను భారత్ విజయవంతంగా తిప్పికొడుతోంది.

# బాలీవుడ్‌లో ఆపరేషన్ సిందూర్!

'ఆపరేషన్ సిందూర్' శత్రుదేశం వెన్నులో వణుకుపుట్టిస్తోన్న పేరిది. ప్రతి భారతీయుడు సగర్వంగా చెప్పుకొంటున్న ఈ పేరుతో సినిమా రానుంది. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా మన సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పేరుతో బాలీవుడ్‌లో సినిమాను తెరకెక్కించనున్నారు. దీనిపై అధికారిక ప్రకటన చేసి ఓ పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఉత్తమ్ నితిన్ దర్శకత్వంలో ఈ సినిమా రానుంది. నిక్కీ విక్కీ భగ్నానీ ఫిల్మ్స్ పతాకంపై ఈ చిత్రం తెరకెక్కనుంది. తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో యూనిఫాం ధరించి.. రైఫిల్ పట్టుకొని నుదుటన సిందూరం పెట్టుకుంటోన్న మహిళను చూపారు. అలాగే బ్యాక్‌గ్రౌండ్‌లో ఫైటర్ జెట్‌లను, మండుతున్న యుద్ధ భూమిని చూపారు. ప్రస్తుతం భారత్ - పాక్‌ల మధ్య జరుగుతోన్న ఉద్రిక్తతలను, పహల్గాం సంఘటనను ఈ చిత్రంలో చూపనున్నట్లు- స్పష్టమవుతోంది. త్వరలోనే ఇందులో నటించనున్న నటీ-నటు-ల వివరాలను వెల్లడించనున్నారు. ఉగ్రవాద లోకానికి వణుకు పుట్టించిన 'ఆపరేషన్ సిందూర్' పేరుతో సినిమా తీసేందుకు సినీ దర్శక నిర్మాతలు పోటీ-పడ్డారు. ఈ పేరును ప్రకటించినప్పుడే సుమారు 15 నిర్మాణ సంస్థలు దీనికోసం రిజిస్టర్ చేసుకున్నాయి. ఇండియన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్‌లో జీ స్టూడియోస్, టీ--సిరీస్ లాంటి కొన్ని బాలీవుడ్ బడా నిర్మాణసంస్థలు కూడా ఈ పేరు కోసం పోటీ-పడుతూ దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే.






## 'సింగిల్స్'తో హాట్ లేడీ ఇక ట్రాక్‌లోకి వచ్చేసినట్టేనా?

డబుస్మాష్ వీడియోలతో నెట్టింట పాపులర్ అయిన ఢిల్లీ భామ కేతికశర్మ. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా మంచి క్రేజ్‌ని సొంతం చేసుకున్న కేతిక వెర్సటైల్ డైరెక్టర్ పూరి దృష్టిని ఆకర్షించి తొలి అవకాశాన్ని దక్కించుకుంది. పూరి తనయుడు ఆకాష్ పూరి హీరోగా నటించిన -రొమాంటిక్- మూవీతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించింది. కానీ తొలి మూవీతో హాట్ బేబీగా గుర్తింపుని తెచ్చుకుందే కానీ హిట్‌ని మాత్రం దక్కించుకోలేకపోయింది. హాటీగా పూర్తి ఎఫర్ట్ పెట్టినా కథ, కథనాలు ఆకట్టుకోలేకపోవడంతో కేతికకు తొలి అడుగులోనే పరాభవం ఎదురైంది. ఆ తరువాత నాగశౌర్యతో చేసిన -లక్ష్య, వైష్ణవ్ తేజ్‌తో చేసిన -రంగ రంగ వైభవంగ కూడా అదే కోలలో చేరి కేతికని తవ్రంగా నిరాశకు గురి చేసింది. పవర్‌స్టార్‌తో కలిసి సాయిధరమ్ తేజ్ చేసిన బ్రో కూడా కేతిక కెరీర్‌ని ట్రాక్‌లో పెట్టలేకపోయింది. అయితే ఇటీవల నితిన్ నటించిన రాబిన్ హుడ్‌లో అదిదా సర్‌ప్రైజ్ అంటూ ఐటమ్ నంబర్‌లో హీటెక్కించింది. శేఖర్ మాస్టర్ వివాదాస్పద స్టెప్పులతో వార్తల్లో నిలిచింది. సినిమా హిట్ కాకపోయినా కేతికని మాత్రం వార్తల్లో నిలిపేలా చేసింది. అయితే కేతిక ఐటమ్ నంబర్లకే పరిమితమా? హీరోయిన్‌గా సక్సెస్‌ని దక్కించుకోలేదా? అనే కామెంట్‌లు వినిపించాయి. ఎంతగా ప్రయత్నించినా తనకు కమర్షియల్ విజయం లభించకపోవడంతో కేతిక కూడా కొంత నిరుత్సాహానికి గురైంది. అయితే తాజాగా శ్రీవిష్ణుతో కలిసి చేసిన -సింగిల్- రీసెంట్‌గా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. హీట్ సమ్మర్‌లో కూల్‌హిట్‌గా నిలిచి శ్రీవిష్ణుతో పాటు కేతికకు, -లవ్ టుడే ఫేమ్ ఇవానకు మంచి విజయాన్ని అందించింది.





## అనసూయ.. నడముతో వయ్యారాల సెగ

అనసూయ భరద్వాజ్.. ఎలాంటి డ్రెస్ లో కనిపించినా కూడా తనదైన గ్లామర్ తో సరికొత్తగా కనిపిస్తూ ఉంటుంది. ఇటీవల షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో నాన్ స్టాప్ గా వైరల్ అవుతున్నాయి. పింక్ కలర్, మల్టీ కలర్ లెహంగా-చోళీ ధరించి అనసూయ చేసిన ఈ ఫోటో షూట్ ఫ్యాన్స్‌ని పూర్తిగా ఆకట్టుకుంటోంది. బోల్డ్ అటిట్యూడ్, క్యూట్ ఫేస్ ఎక్స్ప్రెషన్స్ అంతా కలసి ఈ ఫోటోలు స్పెషల్ గా నిలుస్తున్నాయి. రంగురంగుల దుస్తులు, పర్ఫెక్ట్ స్టైలింగ్ తో అనసూయ ఈ సారి మరీ అందంగా కనిపిస్తోంది. ఈ ఫోటోల్లో అనసూయ వేసిన మల్టీ కలర్ లెహంగా దుస్తులు అద్భుతంగా ఆకర్షిస్తున్నాయి. పైన వేసిన చోళీ పైన చిన్న చిన్న అద్దాలు, కట్లు వేస్తూ డిజైన్ చేసిన పద్ధతి, చీరని ఎగుర వేసిన ఫోటో పాజ్ అంతా చూసేవారికి ఒక కళాత్మక దృశ్యం లా కనిపిస్తోంది. ఈ లుక్‌లో అనసూయ స్టైల్, కాన్ఫిడెన్స్ రెండూ స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఫ్యాన్స్ మాత్రం ఈ ఫోటోలు చూసి కామెంట్స్ వర్షం కురిపిస్తున్నారు. 'అనసూయ గారూ.. మీరు వెన్నెలకంటే అందంగా ఉన్నారు', 'ఒక్క చూపుతో గుండెల్లో తుఫాను' అంటూ ఫ్యాన్స్ రియాక్షన్లు వెల్లువెత్తుతున్నాయి. అనసూయ ఈ మధ్యకాలంలో తన లుక్‌లతో, ఫ్యాషన్ స్టేట్‌మెంట్స్‌తో ఎక్కువగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అవుతోంది.

## దశాబ్దాల బాధకు ఇది సమాధానం

### యుద్ధంపై జాన్వీకపూర్ పోస్ట్

పాకిస్థాన్-భారత్ యుద్ధ నేపథ్యంలో ఇండియన్ ఆర్మీపై దేశ వ్యాప్తంగా ప్రశంసలు కురుస్తూనే ఉన్నాయి. సామాన్యుడి నుంచి సెలబ్రిటీల దాకా అందరూ ఇండియన్ ఆర్మీకి మద్దతు పలుకుతున్నారు. జాన్వీకపూర్ ఇప్పటికే వరుసగా పోస్టులు పెడుతూ ఇండియన్ ఆర్మీకి మద్దతు ప్రకటిస్తోంది. తాజాగా యుద్ధ వాతావరణం గురించి సుదీర్ఘ పోస్టు పెట్టింది. 'ఇన్ని రోజులు మనం యుద్ధం రావొద్దనే కోరుకున్నాం. కానీ టెర్రరిస్టుల మన ప్రజలను చంపుతుంటే సహించేది లేదు. ఇండియా ఎన్నడూ కయ్యానికి కాలు దువ్వలేదు. ఇన్ని రోజులు మన మీద జరిగిన దాడులను తిప్పి కొడుతున్నాం. కానీ దశాబ్దాల బాధ ఇప్పుడు పెరిగింది. ఆ బాధను తీర్చుకోవడానికే ఇప్పుడు మన ఇండియన్ ఆర్మీ రంగంలోకి దిగింది. ఇది దూకుడు కాదు.. దశాబ్దాల బాధకు సమాధానం. -టె-ర్రరిస్టులు అనే వారు భూమ్మీద ఉండటానికి వీల్లేదు. మన సైనికులు బార్డర్ దగ్గర పోరాడుతూ మనల్ని కాపాడుతున్నారు. మన దేశ సౌభ్రాతృత్వాన్ని కాపాడుతున్న సైనికులకు ఎప్పటికీ రుణపడి ఉండాలి. వాళ్ల వల్లే మనం సేఫ్ గా ఉంటు-న్నాం. ఇలాంటి -టైమ్ లో దేశమంత మన ఇండియన్ ఆర్మీకి మద్దతు నిలవాలి. ఎలాంటి ఫేక్ న్యూస్ ను వ్యాప్తి చేయొద్దు' అంటూ చెప్పుకొచ్చింది ఈ బ్యూటీ-.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463